అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి : 04 సంచిక : 526 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార 18- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/



### విదేశీ విద్యా పథకం కింద 1913 మంది విద్యార్థులకు లబ్ది :సీతక్క

హైదరాబాద్ : విదేశీ విద్యా పథకం కింద 1913 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ పథకానికి గత బకాయిలతో కలిసి రూ. 167 కోట్లు చెల్లించామని మంత్రి సీతక్క చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 210 మంది ఎస్సీలు, 100 మంది ఎస్టీలు, 300 మంది బీసీ, 500 మంది మైనార్టీ విద్యార్థులు ఎంపిక అయ్యారని వెల్లడించారు.

TELANGANA

# చర్లపల్లి టెర్మినల్‌కు పొట్టిశ్రీరాములు పేరు

## తెలంగాణ సమాజానికి ఎంతో మేలు చేశారు

- పొట్టి శ్రీరాములును తక్కువగా చూడటం లేదు
- తెలుగు వర్సిటీకి సురవరం పేరు
- నేచూర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు
- పరిపాలన సౌలభ్యం కోసం తెలంగాణలో పేర్లు మార్పు
- గుజరాత్‌లో చేసిన పొరపాటు ఇక్కడ చేయలేదు...
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2లో



## కెటిఆర్ తో తీన్మార్ మల్లన్న

హైదరాబాద్ : అసెంబ్లీ ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో అసెంబ్లీలోని ఎల్పీ లో భేటీ అయ్యారు.

# బడ్జెట్‌లో ఢిల్లీ మూటల లెక్కలే !



**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో దూకిన గోడలు.. సాగర్ సొసైటీలో లీలలు చెప్పమంటే చెబుతాను అంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. ఢిల్లీకి పంపే మూటల లెక్కలు సీఎం చెప్తున్నాడని, ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్ కు డబ్బులు పంపే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు.



## పునర్విభజన అంశంపైఅఖిల పక్షం... ఆ రెండు పార్టీలు దూరం

మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సమావేశం
హాజరైన సీపీఎం, సీపీఐ, మజ్లిస్ పార్టీల ప్రతినిధులు
హాజరుకాని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలులోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

## బిసి బిల్లుకు బిఆర్ఎస్ మద్దతు ఆ మూడు అమలు చేయాలని డిమాండ్ ..



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి విపక్ష బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీ బిల్లును బీఆర్ఎస్ పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించారు. 2లో




## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సెలక్షన్ లిస్ట్ విడుదల

హైదరాబాద్ : హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫలితాలు విడుదల అయ్యాయి. ప్రొవిజనల్ సెలక్షన్ లిస్ట్ ను నేడ టీజీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 581 పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించగా.. 574 మంది ఎంపిక అయినట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. తుది జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడించారుకాగా, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళాశిశు సంక్షేమశాఖల పరిధిలోని వసతి గృహాల్లో 562 అధికారులు , శిశు సంరక్షణ గృహాల్లో 19 మహిళా సూపరింటెండెంట్ పోస్టులకు 2022 డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. 2లో



## ముఖ్యమంత్రి రేవంత్ తో పీపుల్స్ స్టార్ భేటి

హైదరాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డిని ప్రముఖ సినీ నటుడు, పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి కలిశారు. నేటి ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్.నారాయణమూర్తిని సీఎం శాలువాతో సన్మానించారు.

## ఇది గాంధీ భవన్ కాదు.. శాసనసభలో ఎంఐఎం ఆగ్రహం



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ నుంచి ఎంఐఎం సభ్యులు వాకౌట్ చేశారు. సభను నడుపుతున్న తీరును నిరసిస్తూ ఆ పార్టీ సభ్యులు బయటకు వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. “శాసనసభను నడపడంలో ప్రభుత్వం విఫలమైంది. సభలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా? 2లో

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెడదాం : రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ చట్ట సవరణ బిల్లును నేడు అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశపెట్టారు. అనంతరం తెలుగు (పోట్టి శ్రీరాములు) యూనివర్సిటీ పేరు మార్పుపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములుకు బదులు సురవరం ప్రతాప రెడ్డి పేరును పెట్టబోతున్నట్లుగా ప్రకటించారు. సురవరం ప్రతాప రెడ్డి పేరును ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదన చేశారని సభ లో వెల్లడించారు.

చల్లపల్లి టెర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు ..

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక యూనివర్సిటీలకు పేర్లు మార్చుకున్నాం. పరిపాలనా సౌలభ్యం కోసమే కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు, కాళోజీ నారాయణరావు పేర్లు పెట్టుకున్నాం. అదే ఒరవడిలో పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెడుతున్నాం. తెలంగాణ సమాజానికి ఆయన ఎంతో



సేవ చేశారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని అన్నారు%ొ

రోశయ్య పట్ల, ఆర్యవైశ్యల పట్ల అపార గౌరవం ఉంది.

దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సరికాదు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు లేఖ రాస్తా. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను గుర్తుచేసుకుందాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకురావాలని కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను కోరుతున్నానని చెప్పారు.

నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు

బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతామని రేవంత్ ప్రకటించారు. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత. గవర్నర్‌గా, సీఎంగా ఎన్నో సేవలందించారు. నేచర్‌క్యూర్ ఆస్పత్రి సమీపంలో రోశయ్య విగ్రహం నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం అని సీఎం ప్రకటించారు.

పేరు మార్పును వ్యతిరేకించిన బిజెపి

ఇక పేరు మార్పును బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యతిరేకించారు. అసలు పొట్టి శ్రీరాములు పేరు ఎందుకు మార్చాల్సి వస్తుందని ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ కి సురవరం ప్రతాప రెడ్డి పేరును పెట్టాలంటూ ప్రభుత్వానికి సంచలన ప్రతిపాదన చేశారు. తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు మార్చడం అవివేకమైన చర్య అని అన్నారు. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైన వ్యక్తి కాదని, దళితుల కోసం అనునిత్యం పోరాటం చేసిన వ్యక్తి అని మహేశ్వర్ రెడ్డి కామెంట్ చేశారు. అనంతరం తెలుగు వర్శిటి పేరు మార్పు చేసే బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

సభలో ఎస్సీ వర్గీకరణ,బిసి రిజర్వేషన్ బిల్లులు ..

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ వర్గీకరణ బిల్లు ను మంత్రి దామోదర రాజనరసింహ ప్రవేశపెట్టారు.. దీనిపై ప్రస్తుతం సభలో చర్చ కొనసాగుతున్నది.

# పునర్విభజన అంశంపైఅఖిల పక్షం... ఆ రెండు పార్టీలు దూరం

## మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సమావేశం

## హాజరైన సీపీఎం, సీపీఐ,

## మజ్లిస్ పార్టీల ప్రతినిధులు

## హాజరుకాని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అసెంబ్లీ కమిటీ హాలులో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. సమావేశానికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, మజ్లిస్ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రతినిధులు హాజరు కాలేదు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలు పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పాటించాయని, దీంతో పునర్విభజన జరిగితే



నష్టం జరుగుతుందని అంటున్నారు. ముఖ్యంగా, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పునర్విభజనపై గళమెత్తుతున్నారు.

# సంపద సృష్టించే జ్ఞానం లేని సీఎం రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో దూకిన గోడలు.. సాగర్ సొసైటీలో లీలలు చెప్పమంటే చెబుతాను అంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. ఢిల్లీకి పంపే మూటల లెక్కలు సీఎం చెప్తున్నాడని, ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్ కు డబ్బులు పంపే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సోమవారం అసెంబ్లీ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్‌లో పలు విషయాలపై కామెంట్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజసింగ్ చేసిన కామెంట్స్ ను ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్ ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా? అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో తమకు తెలువదా?.. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసు అని, ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5కే మైహెూం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారని చెప్పారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయని, పదేళ్లు అధికారంలో ఉన్న తమకు ఎవరు ఏంటో అన్నీ తెలుసునని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదు అని ప్రశ్నించారు. 70 వేల కోట్లు లోటు అని సీఎం ఒప్పుకున్నారు%ొ %కేటీఆర్ మాట్లాడుతూ రూ. 70 వేల కోట్ల లోటు ఉంది అని సీఎం ఒప్పుకున్నారన్నారు. బడ్జెట్ ముందే ఇలా లీక్ చేస్తారా.. సంపద సృష్టించే జ్ఞానం లేదని విమర్శించారు. ఈ సంవత్సరం మొత్తం నెగటివ్ పాలిటిక్స్ చేశారని, ఇప్పుడు కోవిడ్ లాంటిది ఏమైనా ఉందా? సీఎం అప్రూవర్ గా మారి నేర అంగీకారం చేశారని అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆలోచించాలన్నారు. కేసీఆర్ మీద ఉన్న కోపంతో పంటలు ఎండబెట్టారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అవడానికి సీఎం వైఖరే కారణమని మండిపడ్డారు. కేంద్రం సఖ్యతతో సాధిస్తాను అన్నావ్.. ఏమి సాధించావ్ అని ప్రశ్నించారు. 2014 లో ప్రజలు ఆలోచించి కేసీఆర్ ను గెలిపించారు కాబట్టే ఈ పదేళ్లలో పునాదులు గట్టిగా పడింది. ఇంత మంచి పునాది ఉన్నా%ొ%ఈ కాంగ్రెస్ ఘోరంగా విఫలమయిందని, ముఖ్యమంత్రి గాసిప్స్ మానేసి గవర్నెన్స్ మీద సోయి పెట్టాలని సూచించారు. తాను చెప్పాలంటే చాలా చెప్తా. ఢిల్లీ లో దూకిన గోడలు, సాగర్ సొసైటీ లీలలు అన్ని తనకు తెలుసునని అన్నారు. అవసరం వచ్చినప్పుడు బయట పెడతాను అంటూ సీఎం రేవంత్ పై విరుచుకుపడ్డారు.

రేవంత్ నీతి సూత్రాలపై కేటీఆర్ ఎద్దేవా

తన మీద 15 కేసులు పెట్టిన రేవంత్ రెడ్డికు ప్రజాసామ్య విలువలు ఈ రోజు గుర్తుకు వచ్చాయా%ొ%? రేవంత్ కు ఈ రోజు కుటుంబం గుర్తుకు వచ్చిందా? తమపై దారుణమైన, అసహ్యకరమైన అరోపణలు, మాటలు మాట్లాడినప్పుడు తమ కుటుంబాలు, ఫ్యామిలీలు లేవా? అని కేటీఆర్ ప్రశ్నించారు. తమకు సంబంధాలు అంటగట్టినప్పుడు, తమ పిల్లల్ని రాజకీయాల్లోకి లాగిన రోజు మీకు విలువలు లేవా?, ఈ రోజు ముఖ్యమంత్రి తన పిల్లలు, భార్య గురించి మాట్లాడుతున్నారు, మరి ఆ రోజు తమ కుటుంబాలు ఉండేవి కదా?, ఇదేనా జర్నలిస్టులకు రేవంత్ రెడ్డి ఇచ్చే గౌరవం?, నీతో కలిసి వచ్చినప్పుడు నీ మాటలు చెప్పినప్పుడు యూట్యూబర్లంతా జర్నలిస్టులుగా కనిపించారని. ఇవాళ మిమ్మల్ని విమర్శిస్తే జర్నలిస్టులు కారా? అని ప్రశ్నించారు. ఒకప్పుడు జర్నలిస్టుగా పనిచేసిన వాళ్లు ఇప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను యూట్యూబ్‌లో ఎండగడుతుంటే వాళ్లని జర్నలిస్టులు కాదంటున్నారని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను జర్నలిస్టులు కాదంటూ రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. జర్నలిస్టుల బట్టలు విప్పిస్తా అని రేవంత్ రెడ్డి అన్నప్పుడు ఎవరూ మాట్లాడటం లేదని, ఇదేనా జర్నలిస్టులకు రేవంత్ రెడ్డి ఇచ్చే గౌరవం? విలువలని అసెంబ్లీలో చిలకపలుకులు మాట్లాడి, స్టేషన్ ఘన్‌పూర్‌లో బజారు భాష మాట్లాడాడని అన్నారు. రాజకీయాల్లో హద్దు దాటకూడదని ఇన్నాళ్ళు సంయమనంతో వ్యవహరించామన్నారు. తాము కూడా రేవంత్ లెక్కనే మాట్లాడితే బయటతిరగలేరని అన్నారు. తాము కూడా రేవంత్ రెడ్డి బట్టలు విప్పగలమన్నారు. తాము కూడా సాగర్ సొసైటీ, మైహెూం భుజా వ్యవహారాల గురించి మాట్లాడగలమన్నారు.

అందాల పోటీతో ఏం సాధించాలనుకుంటున్నారు?

అందాల పోటీలు పెట్టి రేవంత్ ఏం సాధించాలనుకుంటున్నారు? కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రం అప్పులు పాలైందని చెబుతూ అందాల పోటీలు పెడతారా?, మింగ మెతుకు లేదు. మీసాలకు సంపెంగ నూనె అన్నట్టుంది అందాల పోటీ కథ అని అన్నారు. రూ. 46 కోట్లతో ఫార్ములా ఈ రేసు పెట్టి రాష్ట్రానికి ఏం తెస్తామో చెప్పినా వినకుండా అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ ఇవాళ రూ. 250 కోట్లతో అందాల పోటీలు ఎందుకు నిర్వహిస్తున్నారు? అని ప్రశ్నించారు. అందాల పోటీలతో ఊరూరికీ బ్యూటీ పార్లర్ పెడతావా? ఇప్పుడు అందాల పోటీలకు అంత ప్రాధాన్యత లేదని అన్నారు. కరెంట్ కోతలు, తీవ్ర వ్యవసాయ సంక్షోభంలో రాష్ట్రం చిక్కుకుంటే, ప్రభుత్వం ఫోకస్ మొత్తం అందాల పోటీల మీద ఉందని అన్నారు.

# విదేశీ విద్యా పథకం కింద 1913 మంది విద్యార్థులకు లబ్ది :సీతక్క

హైదరాబాద్ : విదేశీ విద్యా పథకం కింద 1913 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ పథకానికి గత బకాయిలతో కలిసి రూ. 167 కోట్లు చెల్లించామని మంత్రి సీతక్క చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 210 మంది ఎస్సీలు, 100 మంది ఎస్టీలు, 300 మంది బీసీ, 500 మంది మైనార్టీ విద్యార్థులు ఎంపిక అయ్యారని వెల్లడించారు. విదేశీ విద్యా పథకం కింద మొత్తం 1,110 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇవాళ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన సీతక్క.. విదేశీ విద్యా పథకాన్ని రాజకీయం చేయాలనేది బీఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ తపన అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ బకాయిలు రూ. 4332 కోట్లు ఉన్నాయన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వంలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ చార్జీలు 212 శాతం పెంచామన్నారు. విద్యార్థుల దేశ మానవ వనరులు అని అందుకే మా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. కలుషిత ఆహారంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐఏఎస్ ఆఫీసర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాస్టల్స్ బస చేస్తున్నారని చెప్పారు. మంచి విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తున్నామని ఇందుకోసం నాలుగు నెలల కాలంలోనే రూ.499 కోట్లకుపైగా ఖర్చు చేశామన్నారు.

ఆ విషయం తొక్కిపెట్టారు%ొ% రాజకీయం చేయొద్దు!

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం అయిపోయిందని బీఆర్ఎస్ సభ్యుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు 83 మంది గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఫుడ్ పాయిజనింగ్ , పాము కాట్లతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టి తీసుకొచ్చారు. దుబ్బాక నియోకవర్గంలోని బీసీ హాస్టల్‌లో ఆరో తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేశాడని తెలిపారు. రెండు రోజుల నుంచి ఆ విద్యార్థి కోమాలోనే ఉన్నాడని పేర్కొన్నారు. ఈ వార్త ఎక్కడా బయటకు రాకుండా ప్రభుత్వం తొక్కిపెట్టిందని ప్రభాకర్ రెడ్డి సభలో ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు.

ఆ విషయంపై రాజకీయం చేయొద్దు.. మంత్రి సీతక్క

విద్యార్థి ఆత్మహత్యాయత్నంపై మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. వ్యక్తిగత కారణాలతోనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడని.. అది ప్రభుత్వానికి ఆపాదించొద్దని మండిపడ్డారు. ఆత్యహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థికి నీలోఫర్ ఆసుపత్రి లో వైద్యులు చికిత్స అందజేస్తున్నారని తెలిపారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మొత్తం 114 మంది గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని.. ఆ విషయంలో బీఆర్ఎస్ పెద్దలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. విద్యార్థి ఆత్మహత్యకు తొక్కి పెట్టాల్సిన అవసరం ప్రభుత్వానికి లేనే లేదని అన్నారు. దుబ్బాక హాస్టల్ విద్యార్థి ఘటనలో నివేదికను తెప్పించుకుని సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.

# కెటిఆర్ తో తీన్మార్ మల్లన్న

హైదరాబాద్ : అసెంబ్లీ ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో అసెంబ్లీలోని ఎల్పీ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్దత కల్పించేలా ఢిల్లీ వేధికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా బిఆర్ ఎస్ నేతలను కోరారు..

అలాగే ఈ రోజు అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుపై చర్చించారు. ఈ బిల్లుపై బిఆర్ ఎస్ సభలో బిసిల తరుపుల గళం వినిపించాలని కోరారు. బిసిలకు రిజర్వేషన్ పెంచేందుకు అసెంబ్లీలో బిఆర్ ఎస్ నేతలు తమవంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బిసి బిల్లుకు బిఆర్ఎస్ మద్దతు:

## ఆ మూడు అమలు చేయాలని డిమాండ్ ..

సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. "విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 42 శాతం రిజర్వేషన్ ఫలితాలు వారికి అందినప్పుడు ఆ వర్గాలు చాలా సంతోషపడతాయి. వారికి ఆ ఫలితాలు అందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.. రాష్ట్ర శాసనసభలో మనం బిల్లు ఏర్పాటు చేయడంతో పాటు పార్లమెంటులో పోరాటానికి కూడా బీఆర్ఎస్ పార్టీ కలిసి వస్తుందని తెలుపుతున్నాను" అని హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.

అంతేకాదు.. 'లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు.. ఆయన వెనకాల 100 మంది ఎంపీలు కూడా ఉన్నారు.. ఈ బిల్లు కోసం రాహుల్ గాంధీ గట్టిగా పూనుకోవాలి' అని హరీష్ రావు సూచించారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ఎన్నికలో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించారు. అంతేకాదు.. మొట్టమొదటిసారిగా దేశంలో గౌడ కులస్థుల కోసం మద్యం షాపుల్లో రిజర్వేషన్ సైతం తెచ్చారని అన్నారు.

'రేపు బడ్జెట్ పెడుతున్నారు కాబట్టి బీఆర్ఎస్ పార్టీ పక్షాన మూడు డిమాండ్లను ప్రభుత్వం ఎదుట పెడుతున్నాం.. ఎలాంటి బేషజాలకు పోకుండా ఆ మూడు అంశాలను బడ్జెట్‌లో చేర్చాలని కోరుతున్నాం' అని తెలిపారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.. బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.. క్యారీ ఫార్వర్డ్ విధానంలో అమలు చేయాలి.. బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీకి సైతం వచ్చి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాం.. ఇచ్చిన మాట ప్రకారం బీసీ సబ్ ప్లాన్‌ను చేర్చండి అని హరీష్ రావు రిక్వెస్ట్ చేశారు. ఇందు కోసం బడ్జెట్లో రూ. 20,000 కోట్ల నిధులు పెట్టాలని సూచించారు. మేం చేసిన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు అనుమతి అవసరం లేదని, వాటిని వెంటనే అమలునకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇది గాంధీభవన్ కాదు.. తెలంగాణ శాసనసభ' అని అక్బరుద్దీన్ వ్యాఖ్యానించారు. గాంధీభవన్ తరహాలో కాకుండా అసెంబ్లీని అసెంబ్లీగా నడపాలని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల్లో కనీసం తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఒకవేళ ఇచ్చినా మాట్లాడుతుండగానే మైక్ కట్ చేస్తున్నారని ఇదేం పద్ధతి అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తుండటం బాధాకరమని అన్నారు.

## ఇంటి తాళం పగలగొట్టి చోరీ.

-తులం బంగారం, 1,000 గ్రాముల వెండి ఆభరణాలు దొంగలించిన దుండగులు.





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

వారం రోజుల క్రితం తల్లిగారి ఇంటికి వెళ్లి వచ్చేసరికి తాళం పగలగొట్టి బంగారం, వెండి ఆభరణాలు దొంగలించిన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం

ఎం.సౌమ్య భర్త రంజిత్ కుమార్ వయస్సు 36 సంవత్సరాలు, ఏవీ నగర్, తుర్కాయంజల్ గత ఆదివారం తన తల్లి ఇంటికి వెళ్లి ఆదివారం మధ్యాహ్నం తన ఇంటికి తిరిగి రాగా, తన ఇంటి మెయిన్ డోర్ తాళం, అల్మారా తాళం కూడా పగల కొట్టి తులం బంగారం, 1,000 గ్రాముల వెండి వస్తువులు దొంగలించారు. సౌమ్య ఫిర్యాదు మేరకు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి తాళం పగులగొట్టి లోపలికి చొరబడినట్లు సమాచారం. సీఐ, సెక్టార్ ఎస్ఎల్‌తో పాటు క్రైమ్ సిబ్బంది నేరస్థలానికి చేరుకొని సంఘటనాచారాన్ని పరిశీలించారు. సిసి కెమెరాలు, క్లూస్ టీం కూడా సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 9వ రోజుకు చేరిన ముదిగొండ మండల ఎంఆర్పిఎస్ రిలే నిరాహార దీక్ష



అక్షర విజేత ముదిగొండ :

ఎస్సీ వర్గీకరణ జీవో చట్టబద్ధం అయ్యేవరకు గ్రూప్ ఫలితాలు గానీ నియాకాలు గానీ చేపట్ట వద్దని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు మండలాల వారీగా నిరసన దీక్షను చేపట్టారు. సోమవారం నాటికి 9వ రోజు చేరిన రిలే నిరాహార దీక్షలో ముదిగొండ మండల ఇంచార్జ్ ఎల్ భద్రం మాదిగ,ముదిగొండ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులు పాతశాల నాగేశ్వరరావు మాదిగ,మండల యూత్ అధ్యక్షులు నారా పొంగు జానీమాదిగ,ముదిగొండ నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వాసన్ సంస్థ ఆధ్వర్యంలో మేకలు,కోళ్లకు టీకాలు.



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:

కొమరం భీమ్ జిల్లా తిర్యాని మండలంలో వాసన్ సంస్థ ఆధ్వర్యంలో ఎల్ఐసి ప్రాజెక్ట్ హెచ్ఎఫ్ఎల్ సుజలం లో భాగంగా గుడిపేట, మందగూడ ,బుగ్గగూడ , పంగిడి ,మొహింద, కొలంగూడా, కోర్లోంకా గ్రామాలలో గిరిజనుల కోసం ఈ సంస్థ పనిచేస్తుంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో మేకలు, గొర్రెలకు పారుడు వ్యాధి మరియు కోళ్లకు కొక్కెర వ్యాధులు రాకుండా ఉండటానికి ముందుస్తుగా పశువుల డాక్టర్ ఆధ్వర్యంలో టీకాలు వేయడం జరిగింది.అనంతరం ప్రజలు ఈ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసన్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ దేవరాజ్, కోఆర్డినేటర్ మూర్తి, వెటర్నరీ డాక్టర్ సాగర్

## యాదవ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర మీడియా కన్వీనర్ గా రామకృష్ణ యాదవ్.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

జాతీయ యాదవ హక్కుల పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్ట్ చీమల రామకృష్ణ యాదవ్ (ఆర్.కె.యాదవ్ ) ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కె.యాదవ్ మాట్లాడుతూ నన్ను యాదవ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర మీడియా కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు మా యాదవ సంఘం తరఫున జాతీయ అధ్యక్షుడు మేకల రాములు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి





-అదనపు కలెక్టర్ లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి.

అక్షర విజేత ఖమ్మం :

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించరాదని, గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బి. ఆదెమ్మ గ్రామంలో సర్వే నెంబర్ 231 లో ఎకరం 3 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉన్న భూమికి, తన ఆడపడుచు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా పాసు బుక్కు తీసుకున్నారని, తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం దొరన్ననగర్ కు చెందిన జి. నరేష్ తన భార్య కు సెప్టెంబర్ నెలలో ప్రెగ్నెన్సీ కన్ ఫార్మ్ అయిందని, మా మధ్య కొన్ని గొడవలు జరుగడం వల్ల తన అనుమతి లేకుండా 5 నెలల గర్భవతికి వారి కుటుంబ సభ్యులు అబార్షన్ చేయించారని, దీనిపై తగిన చర్యలు తీసుకొని చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలానికి చెందిన కే. సత్యవేణి బిఎస్సీ బి.ఎడ్ చేసానని తనకు కంప్యూటర్ ఆపరేటింగ్ వచ్చని, తనకు ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన ఎస్.కే. హసీన బ్లాక్ నెంబర్ 30 ఎఫ్ 2 లో నివాసం ఉంటున్నానని, ఇంటిలో షాట్ సర్క్యూట్ జరిగిందని, ఇల్లు మొత్తం బూడిద అయిందని, తనకు పరిహారం అందించి సాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "భుజం మీద భూమి" పుస్తకావిష్కరణ







అక్షర విజేత ఖమ్మం :

ప్రముఖకవి,వాగ్గేయకారుడు,కన్నెగంటి వెంకటయ్య చే కవితా సంపుటి "భుజం మీద భూమి" పుస్తకాన్ని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ చే, న్యూవిజన్ కాలేజ్ లో ఆవిష్కరించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు జాషువా సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు మువ్వ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ సాహిత్యం విమర్శకులు గా గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ . కన్నెగంటి "భుజం మీద భూమి" పుస్తకం లోని అంశాలు, హృదయంలో దాగి ఉన్న భావాన్ని సాహిత్యాన్ని చాలా చక్కగా అర్థవంతంగా సభికులకు అర్థమయ్యే విధంగా ,కవిలో దాగి ఉన్న దళిత సాహిత్యాన్ని, వామపక్ష భావజాలాన్ని సాహిత్య స్వరూపాన్ని కళ్లకు కట్టే విధంగా ఆద్యాంతం సభికులకు ఆనందింపజేసే విధంగా పాటల ద్వారా మాటల ద్వారా రంజింపజేశారు. అదేవిధంగా కవి ఐనాల సైదులు "భుజం మీద భూమి" పుస్తకాన్ని సూక్ష్మంగా కవిలో దాగి ఉన్న సాహిత్యాన్ని నేటితరం యువతీ యువకులకు సాహిత్య ప్రేమికులకు అర్థం పట్టే విధంగా చాలా చక్కగా వివరించడం జరిగింది. ఈ పుస్తకాన్ని కన్నెగంటి వెంకటయ్య జన్మస్థలం అయినా లాలాపురం ప్రముఖ సిపిఎం జిల్లా నాయకులు సంక్రాతి మధుసూదన్ రావు కి అంకితం ఇవ్వడం జరిగింది. ఈ పుస్తకాన్ని వారి కుమారుడు సంక్రాంతి రవికుమార్ కి అందజేయడం జరిగింది. సభాధ్యక్షులు మువ్వ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు గాయకుడిగా గేయ రచయితగా కవిగా ఉన్న కన్నెగంటి నేటి నుండి బుక్కు రూపంలో బుక్ అయిపోయాడు అని చమత్కరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లాలాపురం గ్రామం నుండి తన చిన్ననాటి స్నేహితులు హాజరవడం జరిగింది. అదేవిధంగా గాయకుడు కవి వాగ్గేయకారుడు గజల్స్ రచయిత అయిన కన్నెగంటి వెంకటయ్య మాట్లాడుతూ నేను చదువుకునే రోజులలో ప్రధానంగా బువ్వ కొరకు నేను స్కూల్ కి వెళ్లడం జరిగింది. ఇక్కడ నుండి నా ప్రయాణం ఉస్మానియా యూనివర్సిటీ వరకు వెళ్లి నేడు అప్పల నరసింహా పురం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్ననంటే దానికి కారణం నా తల్లిదండ్రులు. వారు నా చదువు విషయంలో ఎన్నో త్యాగాలు చేయడం జరిగింది. అందులో నా తమ్ముడు శ్రీను సగభాగమై అటు కుటుంబానికి ఇటు నాకు కొండంత అండై నా ఎదుగుదలకు వారు తోడ్పాటు అందించడం జరిగింది .అదేవిధంగా నా అర్ధాంగి అరుణ కుమారి అటు కుటుంబాన్ని పిల్లల్ని నన్ను నా సాహిత్యంలో సగభాగమైంది. నేను చదువుకునే సమయంలో మా ఊరిలో అదేవిధంగా సమాజంలో ఉన్న కుల వివక్ష నన్ను కృంగదీసింది. అయినప్పటికీ చదివే అన్నిటికీ పరిష్కారం మార్గంగా భావించి నా స్నేహితులు (లాలాపురం)సహకారంతోనే నేను ముందడుగు వేస్తూ ...ఆ మార్గంలో ఆ రోజుల్లో సమాజాన్ని పట్టిపీడిస్తున్న సారా వలన అనేకమంది జీవితాలు నా కళ్ళముందే కనుమరిగాయి .ఆ సందర్భంలో నేను రాసిన "ఆక్కో సారాయి చుక్క" పాటతో నేను ఈ ప్రపంచానికి పరిచయం అవ్వడం జరిగింది. అక్కడ నుండి నా ప్రయాణం సినారె రాసిన గజల్స్ ద్వారా నేను పనిచేసిన అశ్వరావుపేట మరియు ముదిగొండ చెరువు మాదారం జిల్లా పరిషత్ హై స్కూల్ లలో సాహిత్య%శీ% మీద ప్రేమతో పిల్లలచే అనేక రచనలు వారిచేత వ్రాయించడం జరిగింది. వారు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో అనేక బహుమతులు పొందడం జరిగింది.. వారిని సాహిత్యంలో నాకంటే ఎక్కువగా తయారు చేయడంలో నేను కృత నిశ్చయైనాను. నన్ను సన్మార్గంలో నడిపించిన సంక్రాంతి మధుసూదన్ రావు కి అంకితం ఇవ్వడం నాకు చాలా గర్వంగా ఉంది. అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి తెలంగాణ గవర్నమెంట్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి లాలాపురం సిపిఎం పార్టీ నాయకులు చింత నిప్పు చలపతిరావు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ఖమ్మం జిల్లా తెలుగు సాహిత్యతెలుగు రచయితలు కొమ్మవరపు, గద్దపాటి శ్రీనివాసరావు ,శేషగిరి పోత గాని ,దేవయ్య,సునంద,అరుణకుమారి,కొండ్రుబ్రహ్మం, మరియు సంక్రాంతి చంద్రశేఖర్ ,రవికుమార్ ఉత్తంకుమార్ ,రమేష్ ,మాజీ సర్పంచి సంక్రాంతి చంద్రశేఖర్ చింత నిప్పు కృష్ణారావు , రామారావు, జానీ, పాషా దామోదర్ గట్టి గుండె వెంకయ్య

# మధ్య గేట్ వద్ద పై వోవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

-ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తర్వాత ప్రజలకు ఒరిగిందేమి లేదు

-నగరంలో ప్రధాన సమస్యలపై 29న నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి

-విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్



అక్షర విజేత ఖమ్మం :

రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ తర్వాత ప్రజలకు ఒరిగిందేమి లేదని, 15 నెలల అధికారంలో పేదలకు ఇళ్ళు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఖమ్మం నగరంలో పలు ప్రధానమైన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గాంధీచౌక్, కమాన్బజార్ వీధులకు అనుసంధానంగా ఉన్న రైల్వే మొండిగేటును పూర్తిగా మూసివేశారని, ప్రభుత్వానికి మొండి గేటుపై ముందస్తు ఆలోచన లేదని ఆరోపించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులుండి జిల్లా కేంద్రానికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని తక్షణం మిని ప్లైవోర్ను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా పేదలకు రేషన్కార్డులు ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్మార్టు రేషన్కార్డులు ప్రకటించి అమలు చేయలేదని ఆరోపించారు. ఖమ్మంలో అంతర్గత రహదారులు నిర్మాణం, ఇళ్ల స్థలాలు, ఆసరా పింఛన్లు పెంపు వంటి అనేక సమస్యలపై ఈనెల 29న ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఖమ్మంలో రాష్ట్ర మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వటం విడ్డూరంగా ఉందన్నారు. డిపో రోడ్డు, ఎన్ ఎస్ టి రోడ్డు, పీఎస్ఆర్ రోడ్డు తో పాటు నగరంలోని ఇరుకుగా ఉన్న పలు రోడ్లను వెడల్పు చేసి ట్రాఫిక్కు ఇబ్బందులేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరానికి బీజేపీ నాయకులు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా దొంగల తిరుపతిరావు, ఎంఏ జబ్బార్, ఎస్కే మీరా సాహెబ్, ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు , భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ ఆవరణలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీల వినూత్న నిరసన





**-మిర్చి దండలు వేసుకొని నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు**

**-మిర్చి రైతుల సమస్యలు పరిష్కరించాలని 25వేల గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు**

అక్షర విజేత ఖమ్మం :

ధర వచ్చే వరకు రైతులు మిర్చి నిల్వ చేసే పరిస్థితి లేదు.గత సీజన్లో ఫిబ్రవరి నుంచి ధర తక్కువ కావడంతో రైతులు కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వ ఉంచారు.తెలంగాణ రాష్ట్రం లో గత సీజన్లో 4 లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి సాగు అయింది.. ధర లేక ఈ సీజన్లో 2లక్షల 40 వేల ఎకరాల విస్తీర్ణం తగ్గిపోయింది అని ఆందోళన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి నాఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి మద్దతు ధర క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ తెలంగాణ మిర్చి పంటలు విదేశీ ఎగుమతికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు. తెలంగాణ మిర్చి పంటను సుగంధ ద్రవ్యాల బోర్డు నుంచి ఆహార పంటల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూధనాచారి, ఎమ్మెల్సీ %c% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ కె నవీన్ కుమార్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ మహమ్మద్ అలీ, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి పాల్గొన్నారు.

# బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేటితో రెండు సంవత్సరాలు





**-రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పైలన్ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అవిష్కరించరు.**

అక్షర విజేత నేలకొండపల్లి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం రూరల్ మండలం పొన్నికల్లు గ్రామం తెలంగాణ మల్లు బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నేటితో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పైలాన్ ను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు..పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు 1364 కిలోమీటర్లు పాల్గొన్న జెర్రిపోతుల అంజని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.. అనంతరం..తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని మాట్లాడుతూ భట్టి విక్రమార్క పాదయాత్ర చేసిన నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అధిక శాతం ఎమ్మెల్యేలు గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారన్నారు.పాదయాత్ర లో ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు..అధికారం చేపట్టిన వెంటనే అనేక సంక్షేమ పథకాలని ప్రజలకు అందజేస్తున్నారు..

# జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేపట్టాలి.. దోమందులసామేలు

**-కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు**

**-సంఘీభావం తెలిపిన తెలుగుదేశం నాయకులు**

అక్షర విజేత ఎర్రుపాలెం:

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోని జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలుగుదేశం మాజీ ఎంపిటిసి దోమందుల సామేలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్పిఎస్ చేపట్టిన నిరసన దీక్ష ఏడో రోజు కొనసాగుతున్న శిబిరానికి వచ్చి దీక్ష పరులకు పూలదండలు వేసి టిడిపి తరఫున పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ నాయకులకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం పునరాలోచించి సమీ అత్తర్ ఏక సభ్య కమిషన్ లోపాలను సవరించి అందరికీ ఆమోదయోగ్యమైన వర్గీకరణ చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశయ సాధనను అంకుట్టిత దీక్షతో సాధించేవరకు ఈ నిరసనను విరమించబోమని ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు.గ్రూప్ వన్,గ్రూప్ టూ, గ్రూప్ త్రీ ఉద్యోగాల నియమాకాలు పూర్తిస్థాయి వర్గీకరణను



జనాభా తమాషా ప్రకారం ఎస్సీ మాదిగలకు11% వర్తించాలా చూడాలని,రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన రెండు పదవులు ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వాలని,విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో మాదిగలకు సముచిత వాటా దక్కలని,తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా సమన్వయం చేసేలా చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు గట్టి గుండె కిషోర్ మాదిగ,మొగులూరు మోహన్ మాదిగ, వెంకటేశ్వరరావు, మారాబత్తుల వెంకన్న,ఉప్పెల్లి జాన్ మాదిగ, బలుసు పాటి రమేష్ మాదిగ,మంద సురేష్ మాదిగ, ఇనపనూరు ముత్తయ్య మాదిగ,మంద శ్యామ్ మాదిగ,కోట కిరణమాదిగ, నంద్రు పండు మాదిగ తదితరులు నిరసన శిబిరంలో పాల్గొన్నారు

# రైతులు అధైర్య పడొద్దు





అక్షర విజేత నర్సింహులపేట

మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్రాంచి కెనాల్ సాగునీటి క్రింద, పంటలు వేసిన పెద్దనాగరం గ్రామంలో పంట పొలాలను తహశీల్దార్ నాగరాజు, వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్, పంట పొలాలను స్వయంగా పరిశీలించి, వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ నర్సింహులపేట మండలంలో 2024 - 2025 ఈ యాసంగి సీజన్లో వరి 5634 ఎకరాలు ,మొక్కజొన్న 336 ఎకరాలు ఇతర పంటలు 550 ఎకరాలు సాగు చేశారని తెలిపారు,..., మీ యొక్క పైరులు పొట్ట దశలో ఉన్నందున, శ్రీరామ్ సాగర్ కాలువల ద్వారా నీరు వారం విడిచి వారం సరఫరా చేస్తున్నందున, రైతులు ఎవరు కూడా గుబులు చెందవద్దని అధైర్య పడవద్దు అని, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి చివరి ఆయకట్టు వరకు నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని, తహశీల్దార్ నాగరాజు రైతులకు భరోసా కల్పించారు. పంటలు ఇంకో 25 రోజులలో కోత దశకు వస్తున్నందున ఉన్న నీటి వసతులను సద్వినియోగం చేసుకొని పూర్తిస్థాయిలో పంట పండించుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాబు, రైతులు మధు, సోమలింగం తదితరులు పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు లేదు

**-బిఆర్ఎస్,బీజేపీ లకు ముస్లిం మైనారిటీలంటే గౌరవం లేదు**

**-అసెంబ్లీలో పొట్టి శ్రీరాములు చర్చపై మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

అక్షర విజేత వర్ధన్నపేట



పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన పొట్టి శ్రీరాములు చర్చ పై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడారు.పొట్టి శ్రీరాములు చర్చ మీద మా అందరికీ ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు చాలా గౌరవం ఉందని ఉందన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డ కొత్త లోనే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించారని అన్నారు.అంతేకాక ఇండియన్ పీనల్ కోర్టును భారతీయ న్యాయ సంస్థ అని ముందుకు తీసుకొచ్చిన దుర్భర ఘనత బీజేపీ పార్టీది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిని అగౌరవ పరిచే విధంగా ఏనాడు ప్రవర్తించలేదన్నారు.కాంగ్రెస్ పార్టీని పాకిస్తాన్ టీం అని బీజేపీ పార్టీ ఇండియా టీం అని మాట్లాడుతున్నారు.బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల తీరును ప్రజలందరూ గమనిస్తున్నారన్నారని తెలిపారు.ముస్లింలు అంటే గౌరవం లేకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మాట్లాడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి ప్రజలకు ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు వెళుతుందని తెలిపారు.పార్లమెంట్ లో మొన్న అంబేద్కర్ ను అవమానిస్తూ నేడు అసెంబ్లీలో దళిత స్పీకర్ ను అవమానిస్తే దానిపైన ఎవరు స్పందించలేదు అన్నారు.పొట్టి శ్రీరాములు అంటే బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల కంటే మా కాంగ్రెస్ ప్రభుత్వానికే చాలా ఎక్కువ ప్రేమ ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలను,మతాలను బేధాభిప్రాయాలు లేకుండా ఒక మంచి ధోరణితో ముందుకు సాగుతుంటే బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు ఓర్వలేక మా కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద పై బురద జలుతున్నారన్నారు.

## గంగా భవాని,లింగమంతుల స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరూ పొందాలి...



అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ నియోజకవర్గం పీఏ పల్లి లో మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రతి ఒక్కరు గంగా భవాని,లింగమంతుల స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పిఏపల్లి గ్రామంలో గంగా భవాని, లింగమంతుల స్వామి జాతర సందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ గంగా భవాని,లింగమంతుల దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,వంగల కృష్ణరెడ్డి, రాయనబోయిన శ్రీను, ఎర్ర యాదగిరి,రమావత్ దామోదర్,గొర్ల శ్రీను,బొడ్డుపల్లీ కృష్ణ, బొల్లిగొర్ల కొండల్,బోగది కృష్ణ రెడ్డి,పెర్ల రవి,వెంకన్న,నర్సింహ, శ్రీను,తదితరులు ఉన్నారు.

## దేవరకొండ పట్టణ వాసి అమెరికా పర్యటన సందర్బంగా ఆత్మీయ వీడికోలు సన్మానం...




అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ యూనిట్ ఆడిటర్ వనం బుచ్చయ్య వసంత దంపతులు ఆరు మాసములు అమెరికా పర్యటనకు వెళ్లుచున్న సందర్భంగా వారిని శాలువ, పుష్పగుచ్ఛముతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ మీ దంపతుల అమెరికా పర్యటన దిగ్విజయంగా పూర్తిచేసుకొని రావాలని, పెన్షనర్స్ సంఘంనకు అవసరమైన కెమెరా అక్కడనుండి తెచ్చి అందజేయాలని కోరినారు. సన్మాన గ్రహిత మాట్లాడుతూ తప్పక వీలైతే తెస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి,కార్యవర్గం సభ్యులు మోటమర్రి పురుషోత్తం,ముసిని వీరయ్య, గుమ్మడవల్లి కోటయ్య మరియు కడారి బలరాములు, అలంపల్లి శ్రీనివాసులు, మహమ్మద్ మౌలానా, బొల్లెద్దు లక్ష్మయ్య పాలుగోన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పెద్దపల్లి ఎమ్మెల్యే పరామర్శ..



అక్షర విజేత/పరకాల ప్రతినిధి

శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తడక ఈశ్వర్ తన కుటుంబ సభ్యులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించారు. ఈనెల ఏడవ తేదీన ఈశ్వర్ తల్లి అయిన తడుక మల్లక్క అనారోగ్య కారణాల వల్ల మరణించారు. సమాచారం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సోమవారం ఈశ్వర్ నివాసానికి వచ్చి తన సోదరులు తడక శంకరయ్య, తడక ఇంద్రసేన, తడక ఈశ్వర్, వారి బావ పెద్దపల్లి ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ను పరామర్శించారు.

## వైభవోపేతంగా అయ్యప్ప దేవాలయ వార్షికోత్సవాలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని న్యూ కాలనీలో గల అయ్యప్ప స్వామి దేవాలయ 23వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు, హెూమం చేశారు. ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించారు. భక్తులు తెల్లవారుజామునే చేరుకొని పూజలలో పాల్గొన్నారు. కాగా ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.




## ఉచిత వైద్య శిబిరాన్ని విలేకరులు సద్వినియోగం చేసుకోండి

### -కొల్లాపూర్ నియోజకవర్గ టియుడబ్ల్యూజే (ఐజేయు) ఉపాధ్యక్షుడు ముంత కృష్ణయ్య

అక్షర విజేత వీపనగండ్ల:



వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు మెడికోవర్ ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మండల పరిధిలోని విలేకరులు సద్వినియోగం చేసుకోవాలని కొల్లాపూర్ నియోజకవర్గ టియుడబ్ల్యూజే (ఐజేయు) ఉపాధ్యక్షుడు ముంత కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వైద్య శిబిరంలో ఉచితంగా 2డికో,ఈసీజీ, షుగర్, బీపీ లాంటి పలు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన తర్వాత మందులు సలహాలు ఇస్తారని తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..





అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి

దేవరకొండ నియోజకవర్గం పిఏపల్లి మండలం అంగడిపేట సాయి మణికంత పంక్షన్ హాల్ తిరుమలగిరి మాజీ సర్పంచ్ సీత శ్రీరాములు కుమారుడి అజయ్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్,వంగల కృష్ణ రెడ్డి,రాయనబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్,రమావత్ దామోదర్, బొడ్డుపల్లీ కృష్ణ, బోగది కృష్ణ రెడ్డి,నిరంజన్,జానీ,పెర్ల రవి, నర్సింహ, బొడ్డుపల్లి భాస్కర్, ఆంజనేయులు, శీలం వెంకట్, రాం రెడ్డి వెంకట్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పో

అక్షరవిజేత మహబూబాబాద్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పోసంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారితో కలసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సోమవారం మహబూబాబాద్ పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి లక్ష్మి తనకు వివాహమై ఇద్దరు పిల్లలు నాపై ఆధారపడి ఉన్నారని,తను వికలాంగురాలినని,ఆసరా పెన్షన్ మాత్రమే నాకు ఆసరా అని కానీ నా ఇద్దరు పిల్లలతో



ఆసరా పెన్షన్ సరిపోక ఇబ్బంది పడుతున్నానని బ్రతుకు దెరువుకు,ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కేందుకు ఏదైనా ఉపాధి ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ పట్టణంలోని4వ వార్డు గాంధీపురానికి చెందిన గందమల్ల నర్సయ్య గుమ్మూనురు శివారు లోని287సర్వే నందు ఉన్న తన3ఎకరాల6గుంటల భూమిలో2ఎకరాల6గుంటల భూమిలో మునిసిపల్ అధికారులు అక్రమంగా నర్సరీ,గుంతలు తీస్తున్నారని తనకు న్యాయం చేసి తన భూమిని ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రయివేటు విద్యాసంస్థలలో బెస్ట్ ఆవేలబుల్ స్కీం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం ద్వారా విద్యార్థుల బిల్స్ రావడం లేదని ఇంటికి పంపించారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సోమారపు లింగయ్య దంతాలపల్లి సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండడం వలన దగ్గర్లోని నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అట్టి షాపును తరలించి నివాస ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన69మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిసిఓ వెంకటేశ్వర్లు,సిపిఓ సుబ్బారావు,ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి,జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్,హార్టికల్చర్ అధికారి మరియన్న,గ్రౌండ్ వాటర్ డిడి సురేష్,వెల్ఫేర్ అధికారిని ధనమ్మ,మత్స్య శాఖాధికారి వీరన్న,మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్,వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## జుంటుపల్లి శ్రీ రామ స్వామి సేవలో





### -ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి
### -దేవాలయంలో కళ్యాణమండపం ఏర్పాటుకు కృషి

అక్షర విజేత, తాండూరు

వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం కేంద్రంలో నే ప్రసిద్ధిగాంచిన జుంటుపల్లి సీతారామ స్వామి దేవాలయం లో సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తాండూరు కు చెందిన స్వర్గీయ సరస్వతీ పర్తాని జ్ఞాపకార్థం పర్తాని కుటుంభీకులు దేవాలయం వద్ద నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి శ్రీనివాస్ రెడ్డి పర్తాని కుటుంభీకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు జుంటుపల్లి శ్రీ రామస్వామి దేవాలయానికి తమ వంతు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. దేవాలయంలో కళ్యాణ మండప నిర్మాణానికి పర్తానీ కుటుంభీకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ శ్యాం సుందర్ రావు, పర్తాని కుటుంభ సభ్యులు ఓం ప్రకాష్ పర్తాని, శ్రీకుమార్, వెంకట్ రెడ్డి, విజయ్, మురళీ, ఉప్పరి మల్లేష్, బి. ప్రకాష్ గౌడ్ తదితరులు ఉన్నారు

## విధులకు రాకుండానే మండల వైద్యాధికారులు రికార్డులలో హాజరు..!!






### -పేరుకే 30 పడకల హాస్పిటల్...
### సమయానికి రాని వైద్య సిబ్బంది
### -ఉన్నత అధికారుల దృష్టికి వెళ్లిన చోద్యం చూస్తున్నారు..!!
### -మధ్యాహ్నం ఒకటి అయిన వెంటనే వెళ్ళిపోతున్న వైద్య సిబ్బంది
### -జిల్లా ఉన్నతాధికారులు రికార్డులను పరిశీలించాలని కోరుతున్న మండల ప్రజలు..??

అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి సామాజిక ఆరోగ్య కేంద్రంలో వచ్చేటువంటి వైద్య సిబ్బంది ఇష్టం వచ్చిన రీతిలో సమయపాలన లేకుండా విధులకు హాజరవుతున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.24 గంటలు వైద్య సిబ్బంది వైద్యం అందించి 9 గంటల సమయంలో స్టాఫ్ నర్స్ వచ్చిన తర్వాత వెళ్లాల్సినటువంటి సిబ్బంది ఉదయాన్నే ఆరు,ఏడు గంటల సమయానికి ఇండ్లలోకి చేరుతున్నారు. ఇదే కాకుండా మండల వైద్య అధికారులు కూడా సామాజిక ఆరోగ్య కేంద్రానికి రాకుండానే హాజరులు వేసుకుంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు. మండల ఉన్నత అధికారులే విధులకు రాకుండా హాజరు వేసుకుంటుంటే కిందిస్థాయి స్టాఫ్ నర్స్,ల్యాబ్,టెక్నీషియన్లు వైద్య అధికారులు వీరు నడిచే బాటలోనే సిబ్బంది నడుస్తుందని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. ఉన్నత మండల వైద్య అధికారులు సిబ్బంది విధులకు హాజరయ్యే సమయము కన్నా 10 నిమిషాలు,15 నిమిషాలు ఆలస్యంగా వచ్చే దాంట్లో అతిశయోక్తి ఏమీలేదు. కానీ విధులకు రాకుండానే హాజరులు వేసుకోవడం సరికాదని గర్భిణీ స్త్రీలు,వైద్యం చేయించుకోవడానికి వస్తున్నటువంటి ప్రజలు చెప్పుకొస్తున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం సమయంలో సిబ్బంది రెండు గంటల సమయానికి వెళుతున్నారని వైద్యం చేయించుకోవడానికి వస్తున్నటువంటి ప్రజల నోట వినిపిస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని మండల ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.

# పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు మంచిగా రాసి విజయవంతంగా పూర్తి చేయాలి







**-ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్**

**- వాంకిడి మరియు కెరీమెరీ పాఠశాలలో 768 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన ఎఎస్పి**

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ సోమవారం రోజు వాంకిడిలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కెరమేరీ మండలం మోది గ్రామంలోని ఆశ్రమ హై స్కూల్ కేజీబీవీ పాఠశాల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల హట్టి గ్రామంలోని ఆశ్రమ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి 768 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు 2500 పెన్నులు 768 వాటర్ బాటిల్స్ అందించారు ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు ఎలాంటి భయం కంగారు పడకుండా మంచిగా పరీక్షలు రాయాలని తెలిపారు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ఇన్ని రోజులు చదివిన అంశాలను ఏకగ్రతతో పరీక్షలు రాయాలని అన్నారు పాఠశాల కళాశాల దశ లో ఉత్తమంగా చదివిన వారికి ఉన్నతమైన స్థాయికి చేరే అవకాశం ఉంటుందని కష్టపడితే సాధించలేనిదంటు ఏది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో వాంకిడి సీఐ సత్యనారాయణ వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ కేరమేరీ ఎస్ఐ విజయ్ ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం కేంద్రంలో సట్ట లత ఆదివారం తన నివాసంలో నిద్రిస్తుండగా,ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ జరిగి ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది,ఆ సమయంలో లతతో కుమారుడు ఇంట్లోనే ఉన్నాడు,మంటలు చెరగడానికి గమనించి వెంటనే ఇంటి నుంచి బయటకు వచ్చి అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పేశారు.ప్రాణ నష్టం తప్పింది, సమాచారం అందిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు,సంఘటనలో సుమారు 2 తులాల బంగారం,ఎల్ఈడి టీవీ,ఇంట్లో ఫర్నిచర్,2 వేల రూ నగదు నష్టపోయినట్లు బాధితురాలు లత తెలిపారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సత్యం బాధితుల కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.





# ఆదిభట్ల మున్సిపాలిటీలో ప్రభుత్వ ఆస్తులకు స్థలాలకు రక్షణ ఎవరు...

**-ఆదిభట్ల ప్రభుత్వ స్థలాలను కాపాడాలంటూ కలెక్టర్ కు వినతి.**

**-మరియా రాణి చర్చ్ స్థలాలు ఆక్రమణకు గురి.**

**-వెంచర్లో పార్క్ స్థలాలు బై నెంబర్లు వేసి అమ్మేస్తున్నారు.**

**-ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించని మున్సిపల్, రెవెన్యూ అధికారులు.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఆదిభట్ల మున్సిపాలిటీ ప్రభుత్వ రికార్డుల నుండి 1962 ఏడి నుండి ఉన్న మరియాపురం కాలనీ ప్రజలు 600 మంది సభ్యులతో ఉన్న ఈ మరియాపురం కాలనీ మరియా రాణి చర్చి 1962 ఏడి లో నిర్మించబడింది, అక్కడ చర్చి వాటర్ ట్యాంక్, మరియపురం రోమన్ క్యాథలిక్ గ్రామ ప్రజల కోసం ఆ ట్యాంక్ ద్వారా మొత్తం క్రిస్టియన్ గ్రామానికి నీరు ఇచ్చే గ్రామ పంచాయితీ కింద ఉంది ఆస్తికి ఆనుకుని 170 చదరపు గజాల చుట్టూ చర్చి పారిష్ పూజారి లేకపోవడంతో పొరుగువారు ఆస్తిని ఆక్రమించి చర్చి ఆస్తిని పడగొట్టారు. వారు ట్యాంక్ నిచ్చెనను తొలగించినందున వారు నీటి లైన్‌ను ఆపివేసే ప్రమాదం ఉంది. వారు నిర్మాణం ప్రారంభించినందున రాబోయే రోజుల్లో వారు ఏదైనా చేసే అవకాశం ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా భవనాన్ని నిర్మిస్తున్నారని, వాటికి సరైన రోడ్లు లేవని, పురపాలక అవసరాలకు అనుగుణంగా భవనాన్ని నిర్మిస్తున్నారన్నారు. చర్చి రోడ్డును పాడు చేయడంతో పాటు తమకు ఎలాంటి ప్రవేశం లేని ప్రైవేట్ మతపరమైన ఆస్తుల రహదారికి అంతరాయం కలిగిస్తున్నారు అని ఆదిభట్ల గ్రామస్తులు అన్నారు. మేము కూల్చివేతలను ఆపడానికి ప్రయత్నించాము, గ్రామ ప్రజల ఆస్తులకు మా హద్దులను స్పష్టంగా చూపించే మా పత్రాలు ఉన్నాయి. మునుపటి ప్రభుత్వ పాలన సమయంలో అతని వద్ద డాక్యుమెంట్లు లేవు. మరియా రాణి చర్చి క్యాంపస్‌కు రోడ్డు, డ్రైనేజీ కోసం మరొక మార్గం లభించిన డ్రైనేజీ పైపు లైన్ కోసం వారు వచ్చి ఆందోళన చేస్తున్న ప్రతిసారీ ఇప్పటికీ మతపరమైన స్థలాన్ని కలవరపెడుతున్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ అధికారులు కూడా పాత, కొత్త అధికారులు చేరి గ్రామస్తులను బలవంతంగా బెదిరిస్తున్నారు. మేము ఆదిబట్ల మున్సిపాలిటీ, ఆదిబట్ల మేనేజర్, కంప్యూటర్ సెక్షన్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లకు 2023 సంవత్సరం కంప్లైంట్ ఇచ్చాము కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మేము ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌కు 2024 సంవత్సరం కంప్లైంట్ ఇచ్చాము కానీ ఎటువంటి చర్య తీసుకోలేదు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు 2023, 2024, 2025 కంప్లైంట్ ఇయర్ ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సిడిఎంఎకి 2024 సంవత్సరం కంప్లైంట్ ఇచ్చాము కానీ ఎటువంటి చర్య తీసుకోలేదు, హెచ్ఎండిఏ కి 2024 సంవత్సరం కంప్లైంట్ ఇచ్చాము కానీ ఎటువంటి చర్య తీసుకోలేదు, మానవ హక్కుల కమిషన్‌కు 2024 సంవత్సరం కంప్లైంట్ ఇచ్చాము కానీ ఎటువంటి చర్య తీసుకోలేదు, ప్రజా దర్బార్ - (తెలంగాణ ముఖ్యమంత్రి)కి 2024 సంవత్సరం కంప్లైంట్ ఇచ్చాము కానీ ఎటువంటి చర్య తీసుకోలేదు. గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం, వారు తమ ఆస్తులలో ఎక్కువ భాగాన్ని శ్రీమిత్ర, ఇతరులకు దాదాపు 60 ఎకరాలు విక్రయించారు. పాత రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 73, 74. ఆదిబట్ల గ్రామం-మరియాపురం కాలనీలో సర్వే నంబర్ 73లో పాత రికార్డుల ప్రకారం స్మశాన వాటిక స్థలం 20 గుంటలు, ప్రస్తుతం 800 చదరపు గజాలు ఉంది. 1962 ఏడిలో మరియా రాణి చర్చి ప్రారంభించారు. మరియాపురం కాలనీ మరియా రాణి చర్చి గ్రేవ్ యార్డ్ ఆస్తి 20 గుంటలు (సర్వే నంబర్ 73) అక్రమంగా ఆక్రమించిన వారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని మేము మిమ్మల్ని సవినయంగా కోరుతున్నాము. ఆదిబట్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు భారీగా, భారీగా కొనసాగుతున్నాయి. ఆదిబట్ల మున్సిపాలిటీలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఎదురుగా, శ్రీమిత్రా వెంచర్ సర్వే నంబర్ 72, 73 74 75, 76, 77, 78 మంది బిల్డర్లు పబ్లిక్ పార్క్ స్థలాన్ని ఆక్రమించి, అక్రమంగా ఆక్రమించి, ఆదిబట్ల మున్సిపాలిటీ అధికారి సహకారంతో భారీ ఇళ్లు నిర్మించారు, సిపిఓ-టౌన్ ప్లానింగ్ అధికారులు లంచం తీసుకొని ఈ ప్రైవేట్ వ్యక్తుల ఆక్రమణదారులకు అధికారిక ప్రభుత్వ అనుమతులు ఇవ్వడం ద్వారా బిల్డర్లతో సెటిల్మెంట్లు కూడా చేస్తారు. తెలంగాణ ప్రభుత్వానికి ఆదిబట్ల కమీషనర్ ఆదాయానికి గండికొడుతున్నారు. మున్సిపాలిటీ ఇచ్చిన జిం2 ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయి, కాని ప్రజలు నిర్మిస్తున్నారు జిం6 అంతస్తులు అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మేము ఆదిబట్ల మున్సిపల్ కమీషనర్,



ఆదిబట్ల మేనేజర్, కంప్యూటర్ సెక్షన్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ అధికారులను సంప్రదించి చాలా ఫిర్యాదులు చేసాము, అయితే ఫిర్యాదులపై అతను చాలా నిర్లక్ష్యంగా నిర్లక్ష్యంగా ఉన్నాడు. జిం6 అంతస్తుల వరకు నిర్మించడానికి అనుమతులు ఇవ్వాలని, ఆదిబట్ల కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు నేరుగా బిల్డర్లను సంప్రదించారు. ఆదిబట్ల కమీషనర్, ఆదిబట్ల మేనేజర్, కంప్యూటర్ సెక్షన్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయ ఆదాయాన్ని ఆపడం, బిల్డర్ల నుండి లంచం తీసుకొని నేరుగా సెటిల్మెంట్లు చేయడం, సమస్యల నుండి తప్పించుకోవడానికి బుల్డింగ్ యజమానులకు వెంటనే రంగులు వేయమని చెబుతున్నారు. దయచేసి ఆదిభట్ల మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలను ఆపాలని కోరుతున్నాను అని స్థానికుడు పల్లె శ్రీనివాస్ గౌడ్ తెలుపుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. మరియాపురం కాలనీ-మరియా రాణి చర్చి ఆస్తి, వాటర్ ట్యాంక్ భూమి, సర్వే 73 నంబర్‌లో 24 గుంటలు, గ్రేవ్ యార్డ్ భూమి 20 గుంటలు ఉన్న 12 ప్లాట్ల భూమిని అక్రమంగా ఆక్రమించిన వారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సవినయంగా కోరుతున్నాము. తక్షణ చర్య తీసుకోండి. పరిశీలించవలసిందిగా మేము మిమ్మల్ని వినమ్రంగా అభ్యర్థిస్తున్నాము. ఆదిభట్ల మున్సిపాలిటీలో 20 వెంచర్లుండగా 20 పార్కు స్థలాలను ఆదిబట్ల కమిషనర్ అండతో ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారు. మేనేజర్, టౌన్ ప్లానింగ్ అధికారి, ఆదిబట్ల మున్సిపాలిటీలోని ఈ 20 వెంచర్లలోని ప్రభుత్వ 20 పార్కు భూములను కాపాడవలసిందిగా కోరుతున్నాము. మేము మీ కోసం 20 లే అవుట్ పార్క్ ల్యాండ్ ప్రూఫ్‌లను అందిస్తున్నాము అన్నారు.

## రైతులందరికీ ఎన్నికల ముందు ఇచ్చిన రుణమాఫీ హామీ, మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి.

**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా.**



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా. అనంతరం అదనపు కలెక్టర్ గారికి వినతి పత్రం. ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ, ములుగు జిల్లాలోని గోదావరి తీర ప్రాంతంలో సింజంట కంపెనీ మొక్కజొన్న సుమారు 19 ఎకరాలలో వేయడం జరిగింది. ఈ మొక్కజొన్న విషపూరిత మైన నకిలీ మొక్కజొన్నలు ఇవ్వటం మూలంగా రైతాంగం నష్టపోయింది అన్నారు. కావున రైతాంగానికి వెంటనే 150000 నష్టపరిహారం ఇవ్వాలని. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని, పహాని నకల ఆధారంగా తీసుకున్న రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని, సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. లక్నవరం ,రామప్ప కాలువ రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదు కోవాలని, మిర్చి రైతులకు క్వింటాకు 25 వేల ధర చెల్లించి మార్కె హెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, ములుగు జిల్లాలో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని,యాసంగి రైతులను దేవాదుల నీటి ద్వారా ములుగు మండలంలోని లక్నవరం ముప్పు రైతులను ఎస్సారెస్పీ కాలువ ద్వారా నెల రోజులపాటు నీరు ఇచ్చి పంటలను కాపాడాలని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బండి నరసయ్య, జక్కుల ఐలయ్య, సారయ్య, వాసం రమేష్, ధనసరి పాని, మద్రి స్వామి, చీడ మహేందర్, గొంది సాంబయ్య ,పోరిక వెంకట్, రమణ ,వాంకుడు వెంకట్రాం పాల్గొన్నారు. ఈ ధర్నాకు సిపిఐ పార్టీ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు,సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య, మద్దతు తెలిపి మాట్లాడినారు.ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## అదనపు కట్న వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య





అక్షరవిజేత,కంగ్టి :

నాగన్ పల్లి: అదనపు కట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కంగ్టి మండలంలోని నాగన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.నాగన్ పల్లి గ్రామానికి చెందిన పొగుల సుజాత - రవీందర్ రెడ్డి దంపతుల రెండవ కుమార్తె పొగుల మహేశ్వరి (22). 2022లో భీంరా గ్రామానికి చెందిన బోన్ డ్ల పండరీ రెడ్డి (తండ్రి గంగారెడ్డి)తో ఆమె వివాహం జరిగింది. వివాహానంతరం మహేశ్వరికి ఇద్దరు కుమారులు జన్మించారు.

కానీ, కొంతకాలంగా మహేశ్వరి భర్త పండరీ రెడ్డి, మామ గంగారెడ్డి, బావ బషిరెడ్డి అదనపు కట్నం తీసుకురావాలని మృతురాలిని వేధించసాగారు. ఈ విషయం గ్రామ పెద్దల దృష్టికి వెళ్లడంతో పంచాయతీ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించారు. అయితే, వేధింపులు అలాగే కొనసాగడంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహేశ్వరి ఈరోజు ఉదయం 6:00 గంటల సమయంలో ఇంట్లో దూలానికి ధోతితో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.సమాచారం అందుకున్న స్ఐపి విజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డీఎస్పీ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో కంగ్టి ఎంఆర్ఓ గారి సమక్షంలో శవపరీక్ష నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతురాలి కుటుంబ సభ్యులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. పోలీసులు విచారణను ముమ్మరం చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**-తహసీల్దార్ ఎంపీడీవోలకు రైతుల వినతి**



అక్షర విజేత నేలకొండపల్లి

నందిగామ కత్తువ ఆయకట్టు లోని చివరి భూములకు సాగునీరు అందించి ఆదకోవాలని పలువురు రైతులు అధికారులను వేడుకున్నారు. మండలం లోని సదాశివాపురం, పాతకొత్తూరు, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన పంట పోలాలను మండల అధికారులు సోమవారం పరిశీలించారు. ఎండుతున్న పంట పొలాలను పొలం గట్ల పై నడుస్తూ...బురదను దాటుకుంటూ వెళ్లి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు మరో రెండు తడుల నీటిని అందిస్తే తప్ప పంట చేతికి రాదని రైతులు అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జె. మాణిక్యాలరావు ఎంపీడీఓ యం.యర్రయ్య లు మాట్లాడు తూ ప్రభుత్వం ప్రకటించిన వారబంధీ విధానం ద్వారా వచ్చే నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటిని ఎక్కడా కూడ వృధా చేయవద్దని పేర్కొన్నారు. రైతులు క్రమ పద్దతిలో నీటిని వినియోగించుకుని పంట దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ కె.రామారావు, ఇరిగేషన్ ఏఈ నరేష్, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సస్పెన్షన్ చేయడం
# అంటే ప్రజా సమస్యలను ఖునీ చేయడమే

**-తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్**

**-ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ నాయకులు చింత మనిషే**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట పట్టణ కేంద్రం లోని శాంతినగర్ 5వ వార్డు నందు బేతెస్థ చర్చ్ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ బి. ఆర్.యస్.పార్టీ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో అమలు చేయని హామీలు అబద్ధాలుగా ఉన్నాయంటూ తెలంగాణా స్వరాష్ట్ర ఉద్యమ నాయకులు, ప్రజా సమస్యలు తన ఊపిరిగా భావిస్తూన్నా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజలకు ఇస్తామన్నా హామీలు ఎక్కడ అనీ మాట్లాడితే దళిత స్పీకర్ ను అవమానించాడంటూ అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం కాంగ్రెస్ కుట్రపూరిత చర్య అనీ,సస్పెన్షన్ చేయడం అంటే ప్రజా సమస్యలను ఖునీ చేయడమే అనీ, జగదీష్ రెడ్డి ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండింస్తూన్నామని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవ పాస్టర్స్ కు పది వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ అబద్దాలు చెప్పి ఓట్లు దండుకొని మోసం చేసిందనీ, మొన్న కులఘణంకనలో కూడా క్రైస్తవుల ఊసు లేకుండా రాష్ట్ర క్రైస్తవ ప్రజలను మోసం చేశారని,చిత్త శుద్ధి ఉంటే ఈ బడ్జెట్ లోనే ముప్పై వేలకోట్లు క్రైస్తవ సంక్షేమానికి కేటాయించాలని, వెంటనే హైదరాబాద్ లో క్రైస్తవ భవనం పనులు ప్రారంభం చేయాలనీ, క్రైస్తవుల పట్ల చర్చి లపై దాడులను అరికట్టడంలో మత స్వేచ్ఛను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందననీ రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ నాయకులు చింత మనిషే,బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, సి. హెచ్. కిరణ్ కుమార్, పి. సామెల్, యల్కా ప్రభాకర్, బోడ లూకా, పి. వి. బోయాజ్, యాకోబు, రూబెన్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు సాఫ్ట్వేర్ ఉద్యోగుల ఔదార్యం



**అక్షర విజేత జనగామ ప్రతినిధి :**



నర్మెట్ట మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 1,50,000 వేల విలువచేసే క్రీడా పరికరాలను వైటెక్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఆసియా సంస్థ యువ ఇంజనీర్లు బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సామల కమల విచ్చేసి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ వారికి క్రీడా పరికరాలను అందజేసిన వైటెక్ సిస్టం ఆసియా సంస్థ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులకు తోడ్పాటునందించుటకు దాతలు సహకరించడం ఎంతో సంతోషకరమన్నారు. ఇతరులకు సేవ చేయాలనే దృఢ సంకల్పం ఉన్నవారికి సమాజంలో మంచి పేరు ఉంటుందని కొనియాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని వీటివల్ల వారిలో శారీరకంగా బలంగా ఉంటారని, మానసిక ఒత్తిడి నిరాశలను తగ్గించడంలో సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి జొన్నాల శ్రీనివాస్ గుప్తా ఉపాధ్యాయులు గుర్రాల కరుణాకర్ రెడ్డి,సిఆర్పీ రవిందర్ లాల్,అంగన్వాడి టీచర్స్ మమత,స్వప్న అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వి. ఆశలత సభ్యులు ఇట్టబోయిన రాజు, మూల కిరణ్ గౌడ్,నాగరాజు, కవిత ,అంజనేయులు, రాములు, సాయిబాబా, శేఖర్ ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ములుగులో 8 వరోజుకు చేరిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నిరసన దీక్షలు.





**-మంద కృష్ణ మాదిగ త్యాగానికి నిలువెత్తు నిదర్శనం ముప్పై ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం.**

**-ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగల బతుకుల్లో వెలుగులు.**

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో 8 వ రోజు నిరసన దీక్ష కార్య క్రమాన్ని నిర్వహించగా, ఈ కార్య క్రమానికి నిరసన దీక్షను పూలమాలవేసి ప్రారంభించిన గుగ్గిళ్ళ సాగర్ మాదిగ ములుగు మాజీ సర్పంచ్ ఎంఆర్పిఎస్ మొదటి తరం నాయకులు. ఈ దీక్ష శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇరుగు పైడి మాదిగ చతిస్గడ్ రాష్ట్ర ఇన్చార్జి ఎంఎస్పీ జాతీయ నాయకులు నిరసన దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేసి రాజకీయ పార్టీలు ఆఫర్ చేసిన పదవులు,టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్ట , నష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందని దాని వల్లనే ఎస్సీ వర్గీకరణ స్వప్నం సాకారం అవుతుందని గుగ్గిళ్ళ సాగర్ మాదిగ, ఇరుగుపై మాదిగలు అన్నారు.ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం గత కొన్ని రోజులుగా ములుగు జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలు చేయడం జరుగుతుం అని అన్నారు.ఎస్సీ వర్గీకరణ మాదిగల 70 ఏళ్ల ఆకాంక్ష అని అన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్ట పోయిందని అన్నారు. కావున ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని దెబ్బ తీయాలని పాలకులు ఎన్నో కుట్రలు చేసిన వాటన్నిటినీ ఛేదించి ముప్పై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ కాపాడుకున్నారని అన్నారు. కొంతమంది జాతి ద్రోహులు ఇప్పటికీ పాలకులు విదుల్చితున్న ఎంగిలి మెతుకులకు ఆశపడి మంద కృష్ణ మాదిగ మీద విమర్శలు చేస్తున్నారని అన్నారు.జాతి ద్రోహులకు మాదిగ జాతే సమాధానం చెప్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింప జేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి తక్షణమే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎమ్మెస్పీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ ఎంఎస్పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ,ఎమ్మెస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, వి హెచ్ పి ఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు, కొడారి సాంబయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల్ల ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకుల రొంటాల బిక్షపతి మాదిగ, ఎంఎస్పి పార్టీ ములుగు మండల అధ్యక్షుడు దూడపాక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల నాయకులు పెండాల సుందర్ మాదిగ, కవ్వంపెల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు రత్నం దామోదర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో 62 ధరఖాస్తులు

**-ప్రజావాణి ధరఖాస్తులు త్వరిగతిన సరైన రీతిలో పరిష్కరించాలి.**

**-అధికారులు ప్రాపర్టీ టాక్స్ చెల్లించాలి.**

**-సిబ్బంది బయోమెట్రిక్ (ఫేస్ రికగ్నయి జేషన్) ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలి.**

**-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ప్రజవాణి ధరఖాస్తులు సరైన రీతిలో అర్జీదారులకు సమధానమిస్తూ పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు 70-80 కిలోమీటర్ల నుండి వారి సమస్యలు చెప్పటానికి ప్రజావాణి కి వస్తున్నారు కాబట్టి ప్రతి ఆర్జిని పరిశీలించి ఖచ్చితమైన సమాధానం తెలుపుతూ వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి కి వచ్చేటపుడు అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న దరఖాస్తుల స్థితి ఎంతో తెలుపుతూ అబ్ స్ట్రాక్ట్ తీసుకొని రావాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి బాపూలే భవనం లో నిర్వహించే ప్రజావాణి ధరఖాస్తులు జిల్లాలో 36 ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని శాఖల వారీగా చదివి వినిపించారు. పెండింగ్ లో ఉన్న 36 రాష్ట్ర స్థాయి ప్రజావాణి ధరఖాస్తులు , అలాగే 630 జిల్లా స్థాయి ప్రజావాణి ధరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజా సమస్యలు తీర్చాలని సూచించారు.కలెక్టరేట్ సిబ్బంది అందరు పేస్ కగ్నయిజేషన్(బయోమెట్రిక్) ద్వారా తప్పనిసరిగా ప్రతిరోజు ఉదయం 10:30 లోపు అలాగే సాయంత్రం 5:00 తర్వాత ప్రతిఒక్కరు హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు.ఆర్థిక సంవత్సరం చివరిలో ఉన్నందున అధికారులు తమ శాఖ కి సంబందించిన కార్యాలయాల మున్సిపాల్టీ, గ్రామ పంచాయతీలకి ప్రాపర్టీ టాక్స్ చెల్లించాలని, అలాగే వివిధ శాఖల కార్యాలయాలకి సంబందించిన బడ్జెట్ వివరాలని ట్రెజరి లో మార్చి 19 లోపు సమర్పించాలని సూచించారు.మార్చి 21 నుండి పదవతరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున స్క్వాడ్ గా పంచాయతీ రాజ్, రెవిన్యూ శాఖ అధికారులకి విధులు కేటాయించటం జరుగుతుందని అందరు విధులు తప్పకుండా నిర్వహించాలని అన్నారు.నేడు నిర్వహించిన ప్రజావాణిలో రెవిన్యూ శాఖకి 34 ధరఖాస్తులు , డి ఆర్ డి ఏ కి 5 ధరఖాస్తులు, ఇరిగేషన్ కి 5,వ్యవసాయ శాఖ 3,మున్సిపాల్టీ 3 ధరఖాస్తులు మొత్తం 62 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించాటానికి సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ డిఏ పిడి వివి అప్పారావు, డి యమ్ హెచ్ ఓ కోటాచలం, డి ఈ ఓ అశోక్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి,డి టి డి ఓ శంకర్, సి పి ఓ కిషన్,ఎస్ సి వెల్ఫేర్ అధికారి లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నీటి కొరత లేదు





**-ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్ఓ**

**-ఆసుపత్రిలో సిబ్బందికి, రోగులకు బోర్ వెల్ ద్వారా నీటి సౌకర్యం కల్పిస్తున్నాం**

**అక్షర విజేత వర్ధన్నపేట**

వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తాగునీటి కొరత లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలనుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో పర్యటించి హాస్పిటల్ లో ఉన్న తాగునీటి సమస్యపై తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపి పేషెంట్ల కొరకు నిర్మించిన ఆర్ఓఆర్ లో ప్రతిరోజు పురపాలక శాఖ నుండి వాటర్ ట్యాంకర్ తెప్పించి ప్రజలకు అందించడం జరుగుతుందని,మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యలను తీర్చుడానికి వాటర్ ప్లాట్ఫామ్ నిర్మించి దానికి సంబంధించిన ట్యాంక్ కూడా తేవడం జరిగిందని తెలిపారు.త్వరలో ఆ ట్యాంక్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిరంతరం అందించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.వాస్తవానికి ఇక్కడ ఎలాంటి నీటి సమస్య సమస్య లేదు సిబ్బందికి మరియు వార్డులోని పేషెంట్లకు బోర్ వెల్ ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.బోర్ వెల్ ద్వారా తగిన నీటిని అందించలేక ఉండడం వలన దానిని త్వరలో రిపేర్ చేసి నిరంతరం నీటిని అందించడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు.ప్రజలు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఉండడానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.వార్డులను సందర్శించి పేషెంట్ల ద్వారా నీటి సమస్య గురించి తెలుసుకోవడం జరిగిందని పేషెంట్లు కూడా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి నీటి సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తామని,డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది వారి వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని దానికి సంబంధించిన వారి పేర్లతో సూచించిన నోటీసు బోర్డు కూడా పెడుతున్నామని చూపించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ అనిల్ కుమార్,ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు అధ్యక్షతన టీవీ ఆర్ వో డబ్ల్యు ఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం






**అక్షర విజేత ఖమ్మం:**

హైదరాబాద్ నాంపల్లి లోని సీసీఎల్ఏ గారి కార్యాలయ ఆవరణంలో టీజీ ఇ జేఏసీ కార్యాలయంలో టీవీరోవా రాష్ట్ర కార్యవర్గ సమావేశం, రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు పడినది,చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను, గ్రామ రెవెన్యూ వ్యవస్థ బలోపేతంకై, భూభారతి 2025,%=వా=% రూపకల్పనలో,... రెవెన్యూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో ఎంతో కృషి చేస్తున్న... తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చి రెడ్డి ని, డిప్యూటీ కలెక్టర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ ని ఘజమాలలతో ఘనంగా సీసీఎల్ఏలో సోమవారం సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పాలన అధికారులుగా 10, 954 పోస్టులు మంజూరి అయినాయి,రెవెన్యూ శాఖలోకి వచ్చిన తర్వాత మీ సమస్యలన్ని కూడా పరిష్కారం అవుతాయి,భూ భారతి 2025, ఆర్ ఓ ఆర్ యాక్ట్ ఉగాది పండుగకు అమల్లోకి వస్తుంది,ఆ తర్వాత గ్రామ పాలనా అధికారులు గ్రామాల్లో బాధ్యతలలోకి వస్తారు,. రెవెన్యూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ నా ధ్యేయం,గత ప్రభుత్వ పాలనలో 25 వేల మంది రెవెన్యూ ఉద్యోగుల పోస్టులు రద్దయి, చెట్టుకొకరు పుట్టకొకరు చేయబడ్డారు,గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడంతోనే కాక,11 వేల పోస్టులు క్రియేట్ చేయించుకోకలిగాము,స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టు 39 పోస్టుల నుండి 50 పోస్టులకి క్యాడర్ స్ట్రెంత్ పెంచుకోగలిగాం,33 సెలెక్షన్ గ్రేడ్ పోస్టులు సాధించుకోగలిగాము, కొత్త డివిజన్లు, మండలాలలో 361 పోస్టులు మంజూరీ చేయించిన ఘనత మనదే330 కంప్యూటర్ఆపరేటరర్స్ కు నెలవారీజీతాలుఇప్పించుకోగలిగాము, ఆఫీస్ సభార్డినేట్ నుండి డిప్యూటీ కలెక్టర్స్ వరకు పదోన్నతులు ఇప్పించుకోగలిగాం,గత పది సంవత్సరాలుగా కోల్పోయిన హక్కులన్నీ కొద్దికాలంలోనే సాధించుకోవడంలో సఫలీకృతులం అయ్యాం.ఈ సందర్భంగా కె రామకృష్ణ మాట్లాడుతూ.. ఆఫీస్ సబాడినేట్స్ నుంచి డిప్యూటీ కలెక్టర్స్ వరకు రెవెన్యూ శాఖలో పదోన్నతులు సాధించుకోవడం,33 సెలెక్షన్ గ్రేట్ పోస్టు సాధించి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు 39 నుంచి 50కి పెంచుకోవడం, 11వేల గ్రామ పాలనాధికారుల పోస్టుల్ని ప్రభుత్వం ఆమోదింప చేయడానికి, లచ్చి రెడ్డి గారి నాయకత్వంలో సాధించుకోవడం శుభ పరిణామం, అస్తవ్యస్తమైన రెవెన్యూ శాఖను బలోపేతం చేసుకోవడంలో అత్యంత కీలకంగా కృషి చేయడం జరిగింది,గ్రామ రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో పూర్వ విఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తీసుకోవడంలో కూడా సఫలీకృతం అవుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానాలలో ప్రధానమైంది, పూర్వ విఆర్వోల సర్వీస్ని పరిగణలో తీసుకొని, కామన్ సీనారిటీ ద్వారా పదోన్నతులు ఇవ్వాలని కార్యవర్గం తీర్మానం చేసినది, ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీనరసింహులు, అసోసియేట్ అధ్యక్షు.లు చంద్రయ్య, పరమేశ్వర రావు, కోళ్ల శ్రీనివాస్, కోశాధికారి కోనబోయిన ప్రసాద్, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు దుస్తుల పంపిణీ

## వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి సంతోష్ కుమార్

## -జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



**అక్షర విజేత, తాండూరు**

ట్రాఫిక్ నియంత్రణ నిబంధనలను పాటిస్తూ రోడ్డు ప్రమాదల నివారిస్తూ ప్రయాణికులకు మరియు పోలీసులకు సహకరిస్తూ మెరుగైన సేవలు అందించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆటో డ్రైవర్లకు సూచించారు. సోమవారం తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫౌండేషన్ ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రొంపల్లి, సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గం ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ ఏర్పాట్లు చేశారు. చేశారు . ఈ కార్యక్రమంలో హాజరైన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు బాలకృష్ణ రెడ్డితో కలసి దుస్తులను పంపిణీ చేశారు, అనంతరం ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిజాయితీ పనిచేయాలని అన్నారు. అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సమస్యలను తగ్గించేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు.అదేవిధంగా రొంపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం తమ వంతు సేవా కార్యక్రమం నిర్వహిస్తానన్నారు. దీంతోపాటు శాంతిభద్రత పర్యవేక్షణకు కూడా సహకరిస్తామని ఆటోడ్రైవర్ కూడా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ డిఎస్పి ప్రశాంత్ రెడ్డి ,తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి, సీఐలు సంతోష్ కుమార్, నాగేష్, ఎస్సైలు రమేష్ ,శంకర్ పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు విద్యార్థులు తదితరులున్నారు



# కోడి వ్యర్ధాలతో లక్షల్లో వ్యాపారం.







**-కంటికి కనిపించేది చెత్త వ్యాపారం లోతుగా చూస్తే కోట్ల సంపాదన.**

**-ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఒక్కో చికెన్ షాప్ కు 45000 చెల్లించి వ్యర్ధాల సేకరణ**

**అక్షర విజేత నేలకొండపల్లి**

ఖమ్మం జిల్లాలో ఖమ్మం మధిర అడ్డాలుగా చికెన్ వ్యర్ధాల వ్యాపారం లాభసాటిగా సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాకు కరీంనగర్ పెద్దపల్లి రామగుండం హైదరాబాద్ లాంటి చోట్ల నుండి చికెన్ వ్యర్ధాలు ఖమ్మం జిల్లా కేంద్రానికి రవాణా అవుతూ నెలకు కోట్లాది రూపాయల వ్యాపారాన్ని లాభసాటిగా చేస్తున్న గానీ సంబంధిత అధికారులు కమిషన్ల మత్తులో కునికి పాట్లు పడుతున్నట్లు తెలుస్తోంది. ఓ కంపెనీకి చెందిన వారు కాంట్రాక్టు పొంది విచ్చలవిడిగా చికెన్ వ్యర్ధాలను రవాణా చేస్తూ ప్రజల ఆరోగ్యం గుల్ల చేస్తూ చేపల సాగులో ఉపయోగిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్న పరిస్థితి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కనిపిస్తోంది. ప్రభుత్వాన్నిబంధనలకు విరుద్ధంగా అర్థబలం అధికార బలం తోడు కావడం ప్రభుభక్తిని చాటుకునే యంత్రాంగం నిరంతరం కాంట్రాక్టర్ల కు చికెన్ వ్యర్థాలు అందేటట్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పని కట్టుకొని మరి పని చేస్తారనే పేరు ఉంది. కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లకు అధికారులు దాసోహం అయినట్లు పలు విమర్శలు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మధిర పట్టణానికి చెందిన వివరాలను అందించేందుకు మున్సిపల్ సంబంధిత ఏ. ఈ సమాచారం అందిస్తామని మీడియాకు సమాచారం ఇచ్చి అంత నిబంధన ప్రకారమే జరిగాయని వివరణ ఇచ్చి వివరాలు ఇచ్చేందుకు తెగ భయపడుతున్న వైనం అత్యంత విస్మయం కలిగిస్తోంది. ప్రజల ఆరోగ్యాలను గుల్ల చేస్తూ అక్రమ సంపాదన కు మరిగిన కొందరు అధికారులు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా నెలనెలా మామూళ్ల మత్తులో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రజావాణి సేకరించిన సమాచారం లో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. ఖమ్మం జిల్లా

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి గ్రామం పంచాయతీ పరిధిలో చికెన్ షాప్ నిర్వాహకుల దగ్గర నుండి సంవత్సరానికి 45 వేల రూపాయలను వెచ్చించి చికెన్ వ్యర్థపదార్థాలు ఆంధ్ర కు తరలిస్తున్న ఓ వ్యాపారి. అక్షర విజేత నేలకొండపల్లి ప్రతినిధి సేకరించిన సమాచారం ప్రకారం తెలంగాణ ప్రభుత్వం చాపల చెరువుల్లో చేపలకు ఆహారంగా కోడి వ్యర్థపదార్థాలను వినియోగించకూడదని నిర్ణయించింది అయినా సరే ఆంధ్రకు చెందిన కొంతమంది వ్యాపారులు ఖమ్మం రూరల్ మండలంలో మండలాల వారీగా మున్సిపాలిటీ అధికారులతో కుమ్మక్కయి చికెన్ వ్యర్థాలను అధిక మొత్తంలో సహకరించి మండలాల నుండి నందిగామకు తరలిస్తున్నారు.ఇది ఇలా ఉండగా మీడియా ప్రతినిధులు ఈ వ్యర్థాలను ఎందుకోసమని మీరు తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రాలకు తరలిస్తున్నారు అని ప్రశ్నిస్తే మున్సిపాలిటీ అధికారుల దగ్గర నుండి మేము వీటిని కొనుగోలు చేస్తున్నాము మీకు చెప్పాల్సిన అవసరం మాకు లేదు ఏదైనా ఉంటే మాకు వ్యర్థాలను తీసుకెళ్లే పర్మిషన్ ఇచ్చిన అధికారులతో మాట్లాడుకోండి అంటూ దురుసుగా సమాధానం చెబుతున్నారు. విశ్లేషకులు తెలిపిన వివరాల ప్రకారం కోళ్ల పెంపకళలో కోళ్ల కోసం ఉపయోగించే కొన్ని కెమికల్స్ ద్వారా ప్రజా ఆరోగ్యానికి హానికరంగా ఉందంటూ గతంలోనుండి పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితులలో ఈ చికెన్ వ్యర్థాలను చిన్నచిన్న ర్యాలీ వాళ్ల ద్వారా నందిగామ కు తరలించి అక్కడ నుండి పెద్ద పెద్ద కంటైనర్ లో ఎక్కడైతే చాపల చెరువులు అధిక మొత్తంలో ఉన్నాయే అక్కడికి పంపించి వాటిని చాప చాపల చెరువుల్లో చాపల ఆహారంగా వినియోగిస్తున్నారు. చేపలను ప్రజలు ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక రకాల రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రభుత్వ అధికారులు వీటిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కొందరు నిపుణులు వైద్యులు సూచిస్తున్నారు. ఈ వ్యాపారం సుమారు ఒక మండలంలో పది నుంచి 15 చికెన్ షాపులు ఉండగా వీరి దగ్గర నుండి ఖమ్మం రూరల్,కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ నాలుగు వాహనాల ద్వారా ఈ వ్యర్థాలను సేకరించి ఆంధ్రకు తరలిస్తున్నారు. ఓ షాపుకు 45 వేల రూపాయలను వెచ్చిస్తున్నారంటే సుమారు ఒక మండలంలో ఆరు లక్షలు రూపాయలు నాలుగు మండలాలలో 25 లక్షల రూపాయల వరకు ఒక సంవత్సరానికి వారు ఖర్చు చేస్తున్నారు ఈ వాహనాల ఖర్చు, లేబర్ ఖర్చు అంతా పోను వారికి అధిక లాభమే వస్తుందని తెలుస్తుంది కేవలం డబ్బు సంపాదన కోసమే ప్రజా ఆరోగ్యంతో ఆటలాడే ఇలాంటి మాఫియాను ప్రభుత్వం వెంటనే అరికట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిందిగా పలువురు కోరుకుంటున్నారు.

# భరోసా' కేంద్రాన్ని సందర్శించిన ఎస్పి..

## - మహిళలకు అండగా భరోసా కేంద్రం


## - తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు, సహాయం అందించాలి

## -జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్



కామారెడ్డి లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్ కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. శనివారం వడ్లురు రోడ్డు కు గ్రీన్ హెూమ్ లో గల భవనంలో వున్న భరోసా సెంటర్ ను జిల్లా ఎస్పి సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, పోలీసులు సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలతో బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులు రాగానే సత్వర న్యాయానికి కృషి చేస్తారని పెర్కొన్నారు. లైంగిక దాడులకు గురైనా బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడైనా పోక్సో, లైంగికదాడుల కేసులు నమోదు కాగానే బాధితులను నేరుగా భరోసా సెంటరుకు తీసుకొస్తున్నామన్నారు. తక్షణమే బాధితులకు సూచనలు, సలహాలు అందించాలని అధికారుల ను, సిబ్బందిని ఆదేశిస్తున్నామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయపరమైన సూచనలు అందించి, వారికి ఎవరూ లేనప్పుడు భరోసా సెంటర్ లో ఆశ్రయం కల్పించాలన్నారు. వీటితో పాటు ఈ భరోసా సెంటర్లు బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు.

## ఊహల రెక్కలతో విహరించిన కథలు




బాలసాహిత్యంలో బాలల ఊహాశక్తి, అభివ్యక్తి, సృజనాత్మకతకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. పిల్లలు తమ మనసులో కలిగిన ఆలోచనలను, కలల ప్రపంచాన్ని, అనుభవాలను కథల రూపంలో వ్యక్తీకరిస్తారు. ఇది వారిలో భాషా నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా, సృజనాత్మకతను, విమర్శనాత్మక ఆలోచనను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం నుండి 20 కిలోమీటర్ల దక్షిణ దిక్కుగా ప్రయాణిస్తే చెరువు అనే గ్రామం వస్తుంది. ఇది కృష్ణానది పరివాహక ప్రాంతానికి అతి దగ్గరగా స్వచ్ఛమైన పల్లె ప్రాంతం. ఈ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు తెలుగు భాష పై మక్కువతో, తమ ఊహాశక్తితో రాసిన కథ సంపుటి ఇది. తెలుగు సాహితీ చరిత్రలోనే ఒక మైలురాయిగా చెప్పవచ్చు.

ఆధునిక సమాజంలోని సమస్యలను పిల్లల దృష్టితో అవగాహన చేసుకుని, సృజనాత్మక పరిష్కారాలను ప్రతిబింబించే 'ఊహలకు రెక్కలు' కథా సంపుటి బాల రచయితల అద్భుత ప్రయత్నానికి నిదర్శనం. ఈ సంకలనంలోని కథలు కేవలం మనోరంజనమే కాకుండా, సామాజిక బాధ్యతా భావాన్ని పిల్లలలో పెంపొందించే ప్రయత్నంగా నిలుస్తాయి.

కుందేలు, ఏనుగు, జింక కలిసి నక్కకి గుణపాఠం నేర్పిన తీరును షేక్ సమీర్ రాసిన కథలో 'అత్యాశ పనికిరాదు, దొరికిన దానితో తృప్తి పడాలని', జీవితంలో ఎదుర్కొనే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఖర్జూరపు సరిత ప్రత్యేకించి బాలికల విద్యావకాశాలపై దృష్టి పెడుతూ, సామాజిక అసమానతలను ఎదుర్కొనే మార్గాలను సూచిస్తుంది. సతైపు సతీష్ రాసిన 'ఫలించిన ఉపాయం'లో అడవిలోని జంతువులను, చెట్లను కాపాడుకోవాలనే సందేశాన్ని ఇచ్చాడు. మాదుగుల మహా లక్ష్మి రాసిన 'ఆకుపచ్చని ఆలోచన' కథలో రమణి అనే అమ్మాయి తన పాఠశాలలో తన పుట్టినరోజున చెట్లు నాటడం ప్రారంభించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. తమ్మిశెట్టి స్రవంతి 'అసలైన స్నేహం'లో స్నేహం గొప్పతనం, స్నేహితుల మధ్య అనుబంధం గురించి మనసును ఆకట్టుకునే విధంగా కథను మలిచింది. ఆదేపు మణిసాహితి 'సమయం విలువ' గురించి తన స్నేహితురాలికి తెలియజేసిన విధానం పాఠకులను ఆకట్టుకుంటుంది. సోమగాని చంద్రతేజ 'బతుకమ్మ సంబరాలు' పాఠశాలలో నిర్వహించిన తీరు, తెలంగాణ సంస్కృతిని ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్న విధానం ఆకట్టుకుంటుంది. పచ్చని పల్లెటూరులో పిల్లలు ప్రకృతిని ఆరాధిస్తూ, పరిరక్షిస్తూ నైతిక విలువలతో విద్యను నేర్చుకోవాలనే ఉన్నతమైన ఆలోచనలతో అద్భుతమైన కథలు రచించారు. బాలసాహితీ రచయిత, ప్రభుత్వ ఉపాధ్యాయులు ముక్కామల జానకిరామ్ సంపాదకత్వంలో వచ్చిన 'ఊహలకు రెక్కలొస్తే..' సంపుటి నేటితరం విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శవంతమైనది. ఈ కథలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినీ విద్యార్థులు కథలు, కవితలు, సంగీతం, ఆటలు, కుటుంబం, సమాజంపై అవగాహన కల్పించుకోవాల్సిన ఆవశ్యకతను ఈ పుస్తకం తెలియజేస్తుంది. ప్రతి కథలోనూ పిల్లలకు ఆలోచించే, ప్రశ్నించే సామర్థ్యాన్ని తెలియజేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ పుస్తకాన్ని పిల్లలతో చర్చించడానికి ఉపయోగించవచ్చు. పిల్లల ఊహాశక్తిని ప్రేరేపించే కథలు తెలుగులో మరింత అభివృద్ధి చెందాలి. చిన్న పిల్లల సృజనాత్మకతను వెలికి తీయడానికి బాలల కథలు, వారి స్వంత రచనలు ఎంతో సహాయపడతాయి. బాలసాహిత్యంలో పిల్లల కథలు మరింత ప్రోత్సాహం పొందాలి, తద్వారా భవిష్యత్తులో గొప్ప కథలకు, బాల రచయితలు ప్రాణం పోస్తారు.

## ఘనంగా యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ఆరంభ్ వార్షికోత్సవ వేడుకలు







### -కరస్పాండెంట్ వాసా సాయి క్రాంతి కుమార్

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట: చిన్నారులకు ఒత్తిడి లేకుండా యూరో కిడ్స్ పాఠశాలలో మానసిక ప్రశాంతత చేకూరేలా పిల్లలకు ప్లే, నర్సరీ, ఎల్ కె జి, యూ కే జీ విద్యను బోధిస్తున్నట్లు యూరో కిడ్స్ ప్రీ స్కూల్ కరస్పాండెంట్ వాసా సాయి క్రాంతి కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాత్రి యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ఆరంభ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులు గా %ఖా% రెడ్డి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ -శ్రీనివాస్ రెడ్డి, అంజలి స్కూల్ కరస్పాండెంట్– అజయ్ కుమార్, త్రివేణి హై స్కూల్ కరస్పాండెంట్ – హరి, హైదరాబాద్ కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ – సంతోష్, న్యూ మిలీనియం హై స్కూల్ కరస్పాండెంట్ – శ్రీనివాస్, స్పేస్ స్కూల్ కరస్పాండెంట్ – అనిల్, వైష్ణవి కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ – కిరణ్, శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ – జగన్, సంస్కార్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ సతీష్ పాల్గొన్నారు. సమాజంలో కుటుంబ బంధాల విలువలను పెంపొందించే విధంగా మదర్స్ డే, ఫాదర్స్ డే, ఉమెన్స్ డే, గ్రాండ్ ఫాదర్స్ డే, వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాల చిన్నారుల నుంచి ఆరు సంవత్సరాల చిన్నారుల కు బోధన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్నేషనల్ ఫ్రాంఛెస్ మోడల్ స్కూల్ యూరో కిడ్స్ పాఠశాలలు 23 సంవత్సరాలుగా బోధనను అందిస్తూ దేశ వ్యాప్తంగా 1600 బ్రాంచీలు ఉన్నాయని చెప్పారు. యూరో కిడ్స్ పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పని తనాన్ని ఎండగట్టాలి

**-దళిత స్పీకర్ అంటూ పదేపదే మీరే స్పీకర్ను అవమానిస్తూరు**

**- ముఖ్యమంత్రి భాషను ఖండించని మేధావులు**

**- ఓటుకు నోటు కేసులో దొంగ నువ్వా కేసీఆర్ గురించి మాట్లాడేది**

**-24 గంటల్లో 24 అబద్ధాలు ఆడే ముఖ్యమంత్రిని ఇప్పుడే చూస్తున్నాము**

**- నీళ్లు ఇచ్చేందుకు అవకాశాలున్న ఇవ్వకుండా పంటలను ఎండబెడుతూరు**

**-ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు ర్యాలీల నిషేధంపై మండిపాటు**

**-ముఖ్యమంత్రికి బుద్ధి చెప్పి తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి**

**- ఈనెల 20న బిఆర్ఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ రాక**

**-వివరాలు వెల్లడించిన మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి



ప్రభుత్వం చేతగాని చేవలేని పని తనాన్ని ఎండగడుతూ ప్రజల పక్షాన కొట్లాడే ప్రధాన పాత్ర బీఆర్ఎస్ పోషిస్తుందని అందులో భాగంగా ఈ నెల 20న నిర్వహించే బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేకుంటూ ఏప్రిల్ 27న భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడుతున్న పదజాలం ఏమిటని అలాంటి పదజాలాన్ని ఖండించని మేధావులు రాష్ట్రంలో ఉన్నారంటే దిగజారుడు రాజకీయాలు కనిపిస్తున్నాయన్నారు. జగదీశ్రెడ్డి స్పీకర్ను అవమానించాడంటే ఆ వీడియోలు చూస్తే ఎక్కడ అలా లేదని అయినా దాన్ని సాకుగా చూపి దళిత స్పీకర్ను అంటారా అని అంటున్నారని పదే పదే స్పీకర్ను దళిత స్పీకర్ అంటూ మీరే అవమానిస్తున్నారని ఓ పదవి వచ్చిన తరువాత కూడా స్పీకర్ను స్పీకర్గా గుర్తించకుండా దళిత స్పీకర్ అంటున్న కాంగ్రెస్ నాయకులు మాటలు మార్చుకోవాలన్నారు. జగదీష్ రెడ్డి ఎక్కడ తప్పు మాట్లాడలేదని అయినా జగదీశ్రెడ్డిని బయటకు పంపించారని జగదీశ్రెడ్డి అసెంబ్లీలో ఉంటే మీ ఆటలు సాగడం లేదని అందుకు బహిష్కరిస్తామని అప్రజాస్వామికంగా చీకటిరోజును తలపించేలా జగదీశ్రెడ్డిని బయటకు పంపారని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి మహిళా జర్నలిస్టు అయినా సరే ఏ జర్నలిస్టు అయినా యూట్యూబ్, సోషల్ మీడియావాళ్ళు ఇష్టామొచ్చినట్లు మాట్లాడుతున్నారు తోలు తీస్తా బట్టలూడదీసి కొడుతా అని మాట్లాడుతున్న ముక్యమంత్రి రేవంత్రెడ్డికి మెంటల్ లేచిందన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆ భాష మాట్లాడితే ఒక్క మేధావి, ఒక్క జర్నలిస్టు మాట్లాడడం లేదని స్పీకర్ రికార్డుల్లో నుంచి తొలగించాల్సింది పోయి నవ్వుకుంటూ కూర్చున్నాడన్నారు. నా కుటుంబం జోలికి వస్తే ఊరుకొనే అంటూ అంతకు ముందు నువ్వు మాట్లాడినప్పుడే ఏమైందని ఈ రోజు నీ కుటుంబాన్ని అంటే బాధ అయితే ఆ రోజు నువ్వు అన్నప్పుడు ఆ కుటుంబాలు బాదపడలేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్రెడ్డి ఎవరినైతే నువ్వు ఇబ్బంది పెట్టావో వారు బాధ కొద్ది మాట్లాడని అర్థం చేసుకొని ప్రజలకు మంచి చేయాలన్నారు. బడ్జెట్లో పెట్టడానికి డబ్బులు లేవు, చెప్పిన హామీలు అమలు చేస్తానికి చేతకాదు. 1వ తారీఖు జీతాలు ఇవ్వలేదు ఇక డీఏల సంగతి చుద్దాము వాటి నుంచి పక్కదారి పట్టాలంటే కేసీఆర్, కేటీఆర్, జగదీష్ రెడ్డిలను ఏదో ఒకటి అని పక్కదారి పట్టించే చేతగాని వాడు చేసే రాజకీయమీదన్నారు. తెలంగాణ కోసం పార్టీ పెట్టి ఢిల్లీ వెళ్ళి గల్లీ గల్లీ తిరిగి కనపడ్డాని కాళ్ళు మొక్కి 14 యేళ్ళు ఉద్యమం చేసి ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ను స్ట్రేచర్ మీదకు పోయిండు మార్చురీకొ పోతడని ఆయన చావు కోరుకుంటావా అని ప్రశ్నించారు. ఇదేమని అడిగితే నేను పార్టీని తిట్టినా కేసీఆర్ను అనలేదని 24గంటల్లో 24 అబద్దాలు మాటలు మాట్లాడుతున్న ఇంత అబద్దాలోడిని నేను చూడలేదన్నారు. నాడు తెలంగాణాకు వ్యతిరేకంగా చంద్రబాబు సంకన చేరి స్టీఫెనక్కు 50లక్షల మూటను ఇచ్చి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగవు నువ్వు నువ్వా కేసీఆర్ గురించి మాట్లాడేదన్నారు. నోరు తెరిస్తే బూతులు తప్ప ఒక్క మాట సరిగా లేదని పొద్దుగాల లేస్తే కేసీఆర్ జపం తప్పితే నీకు బతుకు లేదన్నారు. ప్రజాక్షేత్రంలోకి మేము వచ్చాక ఓటు ద్వారా ప్రజలు బట్టలూడదీసి కొడుతారని నోరుకు ఏది వస్తే అది మాట్లాడకుండా ఓళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో వేల ఎకరాలు ఎండిపోతున్నాయని స్విచ్ వేస్తే కన్నెపల్లి పంప్ హౌజ్ నుంచి అన్నారం, సుందిళ్ళ, యల్లంపల్లి నుంచి నంది మేడారం, లక్ష్మి పంప్ హౌజ్, గాయత్రి పంప్ హౌజ్ దాటుకొని నీళ్ళు వస్తాయని కానీ ఇస్తలేరని అన్నారు. ఉత్తమ్ కుమార్రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని సమీక్షలు పెట్టడు తెలవకుంటే తెలుసుకోడని పొలాలు ఎండిపోతున్నాయని కన్నెపల్లి పంప్ హౌజ్లో రెడీగా ఉన్నాయి ఇవ్వమంటే చాత కాదు కానీ దేవాదుల నుంచి తీసుకొస్తానంటున్నాడని అది ఏదైనా సరే నీళ్ళు ఇవ్వమని వేడుకుంటున్నామన్నారు. బడ్జెట్లో ఆరు గ్యారంటీలకు ఏమీ పెట్టడు అది సాధ్యం కాదని వాటి నుంచి తప్పించుకునేందుకు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఉస్మానియా యూనివర్శిటికి ఎంతో చరిత్ర ఉందని ఎన్నో ఉద్యమాలు జరిగాయని ఇవాళ ఉస్మానియా యూనివర్శిటిలో ఎలాంటి దర్నాలు, రాస్తారోకోలు చేయవద్దని డిసైడ్ చేస్తావా ప్రజాపాలన అన్న నీకు ఎందుకు భయమైందుకైతుందన్నారు. ప్రజాపాలనలో నిరసన తెలిపే హక్కు అందరికి ఉంటుందని ఉస్మానియా యూనివర్శిటి వేదికని దాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. ఉస్మానియాలో ఉద్యమం చేస్తే కేసులు పెడుతామంటే భయపడమని, ప్రజలంతా గమనించాలని ఎన్నికల ముందు ఏం మాట్లాడరు ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారో గమనించి తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకోవాలని చంద్రబాబుకు చెంచాలా పని చేసున్న ముఖ్య మంతికి తగిన బుద్ధి చెప్పాలని విజపి చేశారు. బీఆర్ఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి : బడుగుల లింగయ్యయాదవ్ ఈ నెల 20న సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే బీఆర్ఎస్ ముక్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. ఈ నెల 20న జరిగే బీఆర్ఎస్ జిల్లా ముక్య కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని అలాగే మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్రెడ్డిలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ గ్రామం నుంచి ముఖ్య నాయకులు హాజరు కావాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ బహిరంగసభ విజయవంతంపై చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో వచ్చిన కరువుతో సాగునీరు ఇవ్వకుండా కాళేశ్వరంలో నీళ్ళున్నా కేసీఆర్కు మంచి పేరు వస్తదని కాలేశ్వరం నీళ్ళు డంప్ చేసి ఇవ్వకుండా రైతుల పంట పొలాలను ఎండబెడుతున్న తీరుపై, కరెంట్ సమస్య, ప్రజల మౌళిక సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నా రాక్షస పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వం : బొల్లం మల్లయ్యయాదవ్ (మాజీ ఎమ్మెల్యే, కోదాడ) రాష్ట్రంలో అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అవి అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఇచ్చిన హామీలు మరిచి నామ మాత్రంగా పథకాలు అమలు చేసి అన్ని పథకాలు ఇచ్చామని ప్రచారం చేస్తున్నారని అన్నారు. వ్యవసాయంకు సంబంధించి నీటిని ఇచ్చేందుకు ప్రాజెక్టుల్లో నీరు ఉన్నాయని అధికారులు చెబుతున్నా కాలువల్లో రైతులకు నీళ్ళు రావడం లేదన్నారు. వారబంది ప్రకారం నీళ్ళు ఇస్తామంటే నమ్మి పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే ఆ రైతులు రోడ్డుపాలై నీళ్ళు లేక ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. అవగాహన లేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు అసహనం ప్రకటిస్తున్నారని ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ సైన్యం వెంట పడుతుందన్నారు. అందులో భాగంగా నే వరంగల్లో జరిగే సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ఈనెల 20న నిర్వహించే కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, దావుల వీరప్రసాద్ యాదవ్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, తూడి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన.





**-ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**-పైలెట్ ప్రాజెక్టు కింద**
**-నేటి నుండి జిల్లాలోని 05 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

గోవిందరావుపేట మండలం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చల్వాయి లో ఏఐ ద్వారా బోధనను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానము లో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి, 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగింద న్నారు.ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి, విద్యార్థులు లక్ష్య సాధనకై శ్రమించాలి.భయం వీడి పట్టుదలతో చదవాలి.మంచి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు.ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్,పరీక్షలకు వచ్చే 4 రోజులు చాలా ముఖ్య మైనవి బాగా చదవాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, 10వ తరగతిలో 100% ఫలితాలు సాధించాలని అన్నారు.పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో 100% ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయుల కు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చనీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ, భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణం లో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇస్తా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ ,క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించ వచ్చునని తెలిపినారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పాణిని, డా.శ్రీనివాస్, డా. జయప్రద, ఎం ఈ ఓ దివాకర్, ఎం పి డి ఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏ ఎం ఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తాండూరులో సైబర్ నేరాలపై అవగాహన, పోస్టర్ ఆవిష్కరణ






**-సైబర్ నేరాలపై అవగాహన ఎంచుకోవాలి**
**- డిజిటల్ బెదిరింపులపై 1930కు ఫిర్యాదు చేయాలి**
**- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి**

అక్షర విజేత, తాండూరు

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని నేరల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలి సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్1930కి సంప్రదించలన్నారు.దోపిడిలు, దొంగతనాల కన్నా సైబర్ నేరాలే అంత్యంత ప్రమాదకరమని

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో తాండూరు డీఎస్పీ బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన సదస్సు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాండూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన సైబర్ నేరాలపై అప్రమత్తత పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారని అన్నారు. భారత దేశంలో రూ.30వేల కోట్ల సైబర్ నేరాలు జరిగాయని వెల్లడించారు. ప్రజలు సోషల్ మీడియా పరిచయం వీడియో వాట్సాప్ ఆన్లైన్ వేదికలు అమయాకత్వం, భయం, నిర్లక్ష్యం తదితర అంశాలను అసరాగా చేసుకుని సైబర్ మోసాలు చేస్తారని అన్నారు.డిజిటల్ అరెస్టులు అంటూ ఎవ్వరు చేయరని, అలాటి కాల్స్ వస్తే ధైర్యంగా టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు ద్విచక్ర వాహనాలకు హెల్మెట్ ధరించలేని సూచించారు.అంతకుముందు సైబర్ క్రైం డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి 26 రకాల సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నగేష్, పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ రమేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. జయప్రసాద్, కార్యదర్శి అనిల్ కుమార్, డా.శివకుమార్, పోలీసు శాఖ సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



